నగరంలో క్రిస్మస్ సందడి

- విద్యుద్దీప కాంతుల్లో చర్చిలు - కొనుగోలుదారులతో కిక్కిరిసిన ప్రధాన రహదారులు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లా పరిషత్

నవంబర్ నెల 25 నుంచి సపాటే క్రిస్మస్‌తో మొదలైన క్రిస్మస్ సందడి వారం రోజుల నుంచి నగరంలో జోరందుకుంది. క్రైస్తవ ప్రార్థనా మందిరాలు విద్యుద్దీప కాంతులతో మెరిసిపోతున్నాయి. కొత్త బట్టల కొనుగోలు కోసం జనాలతో షాపింగ్ కాంప్లెక్స్‌లు కిటకిటలాడి పోతున్నాయి. క్రీస్తు జనన ప్రాశస్త్యాన్ని వివరిస్తూ ర్యాలీలు, క్యాండిల్ లైటింగ్ కార్యక్రమాలు ఊపందుకున్నాయి. చోటాబడా నాయకులు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలుపుతూ క్యాండిల్ లైటింగ్ కార్యక్రమాలలో బిజీబిజీగా ఉంటున్నారు..

క్రీస్తు బోధనా మార్గాన్ని అనుసరించే క్రైస్తవులకు క్రిస్మస్ అతిపెద్ద పండుగ. ప్రపంచ వ్యాప్తంగా వర్ణ, కుల, మత భేదాలు లేకుండా అందరూ జరుపుకునేదీ పండుగ. క్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకొని క్రీస్తును ప్రత్యేకంగా ఆరాధించడానికి ప్రతిరోజు డిసెంబర్ 25న క్రైస్తవులు ఈ పండుగను జరుపుకుంటారు. నవంబర్ 25న సపాటే క్రిస్మస్‌తో ప్రారంభమయ్యే ఈ క్రిస్మస్ వేడుకలు కొత్త సంవత్సరం జనవరి 1తో ముగుస్తాయి. డిసెంబర్ నెల ప్రారంభం కాగానే కొవ్వొత్తుల ఆరాధనతో సంబరాలు మొదలవుతాయి. గత వారం రోజుల నుంచి నగరంలోని ప్రధాన చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. పలు క్రైస్తవ ప్రార్థనా మందిరాలు రంగురంగుల విద్యుద్దీపాలతో, వివిధ రకాల అలంకరణలతో మిలమిలా మెరిసిపోతున్నాయి. వస్త్ర దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. గత ఏడాది కంటే ఈ సంవత్సరం షాపింగ్ కాంప్లెక్స్‌లో రద్దీ పెరిగింది. పలు వస్త్ర దుకాణాలు, షాపింగ్ మాల్స్ వినియోగదారులను ఆకర్షించడానికి ఆఫర్లు పెట్టడంతో జనం క్యూ కడుతున్నారు. క్రిస్మస్ పండుగకు సంబంధించిన పలు రకాల మెటీరియల్స్‌తో రోడ్ల పక్కన దుకాణాలు విస్తృతంగా వెలిశాయి. క్రిస్మస్ ట్రీలు, నక్షత్రాలు, గంటలు, బెలూన్‌లు, రంగు రంగుల కాగితాలు, శాంతాక్లాజ్ బొమ్మలు, విద్యుత్ బల్బులు, తదితర మెటీరియల్స్‌తో దుకాణాలు కళకళ లాడుతున్నాయి. మొత్తానికి కర్నూలు నగరంలో క్రిస్మస్ పండుగ ముందే సందడి, సంబరాలు, వేడుకలు జోరందుకొని నగర ప్రజలకు కనువిందు చేస్తున్నాయి.

అధికారుల నిర్లక్ష్య వైఖరిపై కలెక్టర్ ఆగ్రహం

ప్రజాశక్తి - మంత్రాలయం

విధుల్లో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె మంత్రాలయంలో పర్యటించారు. రామచంద్ర నగర్ కాలనీలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఎన్‌టిఆర్ (జగనన్న) కాలనీ వాసులను కలుసుకొని సమస్యలపై ఆరా తీశారు. ఈ కాలనీలో గత రెండేళ్లుగా తాగునీటి సమస్య ఉందని, వీధి లైట్లు లేవని, రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, డ్రెయినేజీ వ్యవస్థ లేదని స్థానికులు వాపోయారు. వెంటనే స్పందించిన ఆమె 'ఏమయ్యా..! ఏం చేస్తున్నారు. సినిమా చూస్తున్నారా' అంటూ ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వెంకటరాముడుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కార్యదర్శి ఉపేంద్ర రెడ్డిని ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాపవుట్ అయిన విద్యార్థులు ఎంతమంది ఉన్నారని, ఉపాధి పనులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి చెప్పినా తల్లిదండ్రులు వినడం లేదని ఉపాధ్యాయులు తెలిపారు. వర్షాధారమైన నియోజకవర్గంలో పంటలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ లేక చాలా మంది ప్రజలు వలసలు వెళ్తుంటారని విలేకరులు ఆమె దృష్టికి తెచ్చారు. పదో తరగతి పరీక్షలకు సమాయత్తం అవుతున్న విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. విద్యార్థుల కోసం వండిన వంటను రుచి చూసి నాణ్యతపై నిర్వాహకులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం తయారీకి ఉపయోగించే రిజిస్ట్రర్‌ను చూడాలని పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు వీరోభద్రరావును కోరగా.. 'గది తాళాలు మా వద్ద లేవు. సెలవులో ఉన్న ఉపాధ్యాయుని వద్ద ఉన్నాయి. మీ అనుమతితో తాళాలు పగులగొడతామ'ని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ... 'సెలవుపై వెళ్తున్న ఉపాధ్యాయులు తాళాలిచ్చి వెళ్లాలిగా. భలేగా ఉన్నారయ్యా' అంటూ వెనుదిరిగారు. గ్రామ సమీపంలో ఉన్న నల్లవాగులో రోజా రైతులు పొలాలకు మోకాలి లోతులో డ్రెయినేజీలో నడవాల్సి వస్తోందని, వంతెన నిర్మించాలని రైతు వనికె నాగరాజు వినతి పత్రం అందజేశారు. అంచనా వేయించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు మంత్రాలయం చేరుకున్న ఆమె ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, డిపిఒ, నియోజక వర్గ అభివృద్ధి అధికారి భాస్కర్, హౌసింగ్ డిఇ లాలీ కృష్ణయ్య తహశీల్దార్ కె.రమాదేవి, ఎంపిడిఒ నూర్జహాన్, డిప్యూటీ ఎంపిడిఒ మల్లికార్జున, పంచాయతీ రాజ్ ఎఇ మల్లయ్య, ఆర్ఐ జనార్దన్ రావు, విఆర్ఒ భీమనగౌడ్, టిడిపి పట్టణ ఇన్‌ఛార్జీ బి.వరదరాజులు, ఎంపిటిసి మేకల వెంకటేష్, టిడిపి నాయకులు పవన్ కుమార్, మేకల నరసింహ, మల్లికార్జున, ఆర్‌కె.రఘు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ సిరి

అక్రమ నోటీసులు రద్దు చేసే వరకు పోరాటం

-తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా
-తహశీల్దార్ వచ్చేంతవరకు బైఠాయింపు
-స్పష్టమైన హామీతో ధర్నా విరమణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో కల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ప్రజలతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కర్నూలు సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సుధాకరప్ప అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, న్యూసిటీ కార్యదర్శి టి రాముడు మాట్లాడారు. గత కొన్ని రోజుల క్రితం ముజాఫర్ నగర్, గంగావతి నగర్, గోవర్ధన్ నగర్, సుందరయ్య నగర్, కన్యకా పరమేశ్వరినగర్, కల్లూరు చెంచునగర్ ప్రాంతం హంద్రీనది పరివాహక ప్రజలకు తహశీల్దార్ కార్యాలయ అధికారులు, స్థానిక సచివాలయ అధికారులు వారం రోజులలో తమ ఇళ్లు ఖాళీ చేయాలని అక్రమ నోటీసులు అందజేశారని విమర్శించారు. ఈ ప్రాంత హంద్రీ నది పరివాహక ప్రజలు నదిని ఆక్రమించి ఆక్రమంగా ఇళ్ళు కట్టుకున్నారని అధికారులు నోటీసులు పంపించడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. గత 30, 40 ఏళ్లుగా ఇక్కడ పేద ప్రజలు నివసిస్తున్నారన్నారు. హంద్రీ నది నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా నివాసాలు ఏర్పరచుకుని జీవిస్తున్నారన్నారు. చాలా మంది ఇళ్లకు పట్టాలు ఉన్నాయని, పొజిషన్ సర్టిఫికెట్ ఉన్నవారు ఉన్నారని, వారంతా ఇంటి పన్నులు, కుళాయి పన్నులు, కరెంట్ బిల్లు ఇలా ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్నారని తెలిపారు. గత 50 ఏళ్లుగా ఎవరికి హంద్రీ నది వలన ఏ సమస్య రాలేదని, మరి ఈరోజు అధికారులు హంద్రీ నదిని ఆక్రమించారన్న పేరుతో వారికి నోటీసులు పంపించారన్నారు. పేదలకు ఇచ్చేముందు ఎంతో మంది పెద్ద వాళ్ళ రాజకీయ పలుకుబడి ఉన్నవాళ్లు, వ్యాపారవేత్తలు వారికంటే ముందే హంద్రీ నదిని ఆక్రమించి, నదిలోనే గోడలు లేపి ఇల్లు కట్టుకున్నారన్నారు. ప్లాట్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఈరోజు వాళ్ళకి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వారి ఇళ్లు కూలగొట్టకుండా పేదల గృహాలను అధికారులు కూలగొట్టడానికి సిద్ధమవడం సిగ్గుచేటయినా విషయమని విమర్శించారు. తహశీల్దార్ అక్రమంగా ఇచ్చిన నోటీసులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పేద ప్రజల వెంట సిపిఎం ఉంటుందని, భవిష్యత్తులో వారందరినీ కలుపుకొని నగర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని అధికారులను హెచ్చరించారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన తహశీల్దార్‌కు సిపిఎం నాయకులు ప్రజల తరపున వినతి పత్రం అందజేశారు. తహశీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ మీరు హంద్రీ స్థలంలో ఉన్నారని గుర్తుంచుకోవాలని, ఇక మీదట ఇల్లు కొనుగోలు అమ్మకాలు చేయరాదని తెలిపారు. ఇరిగేషన్ వాళ్లు మాకు నోటీసులు పంపమని చెప్పడం వల్ల మేము నోటీసులు ఇచ్చామని, హంద్రీ పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు వివరిస్తానని హామీ ఇచ్చారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎంసి.ఆనంద్, హుసేన్ బాష, జి.ఏసు, ఎం భాస్కర్, జె శ్రీనివాసులు, బి.మధు, బి అయ్యస్వామి ఖాదర్‌బాష, వలిబాష, రవి యూనిస్‌బాష, జమ్మన్న, షేక్ మలాన్, బి.మౌలాలమ్మ, లక్ష్మీదేవి, సావిత్రమ్మ, మౌలాబి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేర నివారణే ప్రథమ లక్ష్యం

-రౌడీషీటర్ల లోకేషన్ల జియో ట్యాగింగ్ - మోసాలు, ల్యాండ్ మాఫియా పై కేసులు
-నూతన సంవత్సరంలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి
- నేర సమీక్షలో జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నేర నివారణే లక్ష్యంగా పని చేయాలని, ఎపి రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘాఉంచి వారి లోకేషన్లను జియో ట్యాగింగ్ చేయాలని జిల్లాలోని పోలీసు అధికారులకు ఎస్‌పి విక్రాంత్ పాటిల్ తెలిపారు. దొంగతనాలు, ప్రాపర్టీ కేసులు చేధించి , రికవరీల శాతాలను బాగా పెంచాలన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు. సంవత్సారాంతం వస్తున్నందున రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. జనవరి నుంచి ప్రతి రౌడీషీట్స్‌ను, సస్పెక్ట్ షీట్స్‌లను మొత్తం సమాచారం (ఫోటోలు, ఆధార్, బ్యాంకు వివరాలు, లొకేషన్స్ జియో ట్యాగింగ్, ఫోన్ నంబర్స్) సిసిటిఎన్ఎస్‌లో అప్ లోడ్ చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తూ ఎక్కువ కేసులు నమోదై ఉన్న వారి పై జిల్లా బహిష్కరణ , పీడి యాక్ట్ లు నమోదు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఉద్యోగాల పేరుతో మోసాలు, ల్యాండ్ మాఫియా చేసే వారిపై కేసులు నమోదు చేయలన్నారు. 2015 నుండి 2025 వరకు (10 సంవత్సరాల నుండి) ఎలాంటి కేసులు నమోదు కాకుండా, సమస్యలు లేకుండా ఉన్న రౌడీ షీటర్లను బాగా రివ్యూ చేయాలన్నారు. మంచి నడవడిక కలిగిన రౌడీ షీటర్లను రౌడీషీట్ నుండి తొలగించే విధంగా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాలను బాగా తగ్గించాలన్నారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, జిగ్ జాగ్ డ్రమ్స్, స్పీడ్ బ్రేకర్స్, బ్లింకర్స్ ఏర్పాటు చేయించాలన్నారు. పెండింగ్ కేసులు తగ్గించాలని, ప్రాపర్టీ , దొంగతనం కేసులను చేధించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మహిళల పై నేరాల జరగకుండా నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పని చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితులకు న్యాయం చేయాలన్నారు. పోక్సో , బాలికల మిస్సింగ్ , గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. వచ్చే నూతన సంవత్సరం నుండి అందరూ బాగా పనిచేయలన్నారు. జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌లపై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కేసులో ఈ సాక్ష్య యాప్ ను బాగా వినియోగించాలన్నారు. ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లతో పెండింగ్ కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయించాలన్నారు. ప్రొబేషనరీ ఎస్ఐలు బాగా పనిచేయాలన్నారు. కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్‌కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ బాగా చేయాలన్నారు. ఉలిందకొండ పరిధిలో ఎటిఎం చోరికి ప్రయత్నించిన కేసులో డిజిపి నుండి ఎబిసిడి అవార్డు పొందిన పోలీసులను, గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్‌పి గారు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. అడిషనల్ ఎస్‌పిలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్‌పిలు బాబు ప్రసాద్ , వెంకట్రామయ్య , హేమలత, భార్గవి ,సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

నేర సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

టిడ్కో ఇళ్ల నిర్వహణ మున్సిపల్ అధికారులదే

- ప్రజాశక్తి కథనానికి టిడ్కో అధికారుల వివరణ

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

టిడ్కో గృహాలను పూర్తి చేసి మున్సిపల్ అధికారులకు అప్పగించడం కోసమే టిడ్కోను స్థాపించారని, పూర్తయిన ఇళ్ల నిర్వహణ మున్సిపల్ అధికారులదేనని టిడ్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు. మంగళవారం ప్రజాశక్తితో ప్రచురితమైన 'మారని టిడ్కో' కథనానికి ఆయన వివరణ ఇచ్చారు. కర్నూలులో 10వేల ఇళ్లలో 2,224 ఇళ్ళు పూర్తి స్థాయిలో పూర్తయ్యాయయని, రోడ్లు, మురుగు కాలువలు, నీటి సరఫరా వీధి దీపాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలతో సహా కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు అప్పగించబడ్డాయని తెలిపారు. ఆదోనిలో 1632 ఇళ్ళు, ఎమ్మిగనూరులో 1920 ఇళ్లను, నంద్యాలలో 2096 ఇళ్లను, ఆళ్లగడ్డలో 1392 ఇళ్లను, డోన్‌లో 288 ఇళ్లను పూర్తి చేశామని తెలిపారు. కర్నూలు యుఎల్‌బిలోని జగన్నాథగట్టు, ఆదోని యుఎల్‌బిలోని సిరిగుప్ప రోడ్డు, ఎమ్మిగనూరు యుఎల్‌బిలోని శివన్న నగర్, మైనారిటీ కాలనీ, సోగనూరు రోడ్డు వద్ద గృహ నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎస్‌పిసిఎల్ ఏజెన్సీ ద్వారా కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరులో మౌలిక సదుపాయాల పనులు ఇంకా ప్రారంభం కాలేదని తెలిపారు. పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు, మున్సిపల్ అధికారులకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

తడకనపల్లెలో సోలార్ ప్యానెల్‌ను పరిశీలిస్తున్న ఎస్ఇ ప్రదీప్‌కుమార్ , తదితరులు

విద్యుత్ అధికారుల పల్లె బాట

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కరెంటోళ్ల పల్లెబాట కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్ఇ ఆర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) భాస్కర్, కల్లూరు మండల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి వెంకటేశ్వర్లు, తడకనపల్లె జూనియర్ లైన్మెన్ జాన్సన్ ఇతర విద్యుత్ సిబ్బందితో కలసి పల్లెబాటలో పాల్గొన్నారు. తడకనపల్లె మజారా గ్రామం ఓబుళాపురం లో విద్యుత్ సమస్యల గురించి గ్రామస్తులని అడిగి తెలుసుకుని కొన్ని సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించారు. కొన్నింటిని రాసుకొని ఎస్టిమేట్ వేసి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వారితో పాటు కల్లూరు మహిళా సమైక్య అధ్యక్షురాలు జుబేదా కార్యక్రమంలో పాల్గొని వారి సంఘంలోని కొంతమంది సభ్యులు సోలార్ ప్యానెల్ అమర్చుకున్న గృహాలను ఎస్ ఇ విజిట్ చేశారు. సుల్తాన్‌కు, రాములమ్మకు సూపరిటెండెంట్ ఇంజనీర్ ఆర్ ప్రదీప్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారి లాగే మిగతా గ్రామస్థులు కూడా ఇళ్లకు సోలార్ ప్యానెల్ అమర్చుకోవాలని గ్రామస్థులకుసూచించారు. తడకనపల్లి గ్రామంలో వోల్టేజ్ సమస్య ఉన్నందున నూతనంగా ఒక 63 కెవి విద్యుత్ నియంత్రికను అమర్చారు. దాని వల్ల 150 గృహాలకు లో ఓల్టేజ్ సమస్య తీరిందని గ్రామస్తులు విద్యుత్ అధికారులకు వివరించారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

-ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ చేసిన గౌరుచరిత

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి అన్నారు. మంగళవారం ఓర్వకల్లు మండలంలోని లొద్దిపల్లె గ్రామంలో న్యూ కర్నూలు జిల్లా అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ కె.తిరుపాల్ రెడ్డి-ఉమాదేవి, కె.వెంకటరామిరెడ్డి-కె.రామేశ్వరమ్మ దంపతుల సహకారంతో కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఎస్‌సి కాలనీలో రూ.20 లక్షలతో సిసి రోడ్లు, డ్రెయినేజీ పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. బీసీ బాలుర హాస్టల్, వసతి గృహాలను పరిశీలించి, భవనాలు శిథిలావస్థకు చేరుకున్నందున కొత్త భవన నిర్మాణాలను చేపట్టేలా చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నాగిరెడ్డితో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత

చెన్నమ్మ సర్కిల్లో సిఐటియు శ్రామిక్ ఉత్సవ్

మహాసభల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కర్నూలు చెన్నమ్మ సర్కిల్లో శ్రామిక ఉత్సవ్ కళారూపాల ప్రదర్శన ప్రదర్శన సిఐటియు నగర అధ్యక్షులు నగేష్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిఎస్.రాధాకృష్ణ,. ఎండి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు దివాకర్, నగర కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి సాధించిన కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి కేవలం నాలుగు లేబర్ కోడ్స్ పెట్టడం వల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. చట్టాన్ని ఎవరైనా యజమానులు ఉల్లంఘిస్తే కార్మికులు చట్టాలను ఉపయోగించుకొని వారికి రావాల్సిన బెనిఫిట్స్, హక్కులను పొందేవారు యజమానులు అమలు చేయకపోతే కచ్చితంగా వారికి శిక్షలు పడతాయని భయం ఉండేదన్నారు. ఇప్పుడు లేబర్ కోడ్స్ వల్ల అలాంటి భయం పోయి కార్మికులు యజమానులకు బానిసలుగా ఉండాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. కార్మికులు యజమానులను బతిమాలుకొని , అడుక్కొని తమకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన పరిస్థితి కల్పించారన్నారు. గిగ్ వర్కర్స్‌కు కార్మిక కోడ్స్ ఉపయోగపడతాయని చెబుతున్న ప్రభుత్వం ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో ఎక్కడ స్పష్టంగా చెప్పలేదన్నారు. సిఐటియు 18వ భారత మహాసభలను విజయ్వంతాన్ని కాంక్షిస్తూ నగరంలో శ్రామిక ఉత్సవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రామికులు, కార్మికులు, వారి కుటుంబాలలోని పిల్లల ద్వారా ఈ శ్రామిక ఉత్సవ్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజానాట్యమండలి సుందరయ్య విజ్ఞాన కేంద్రం సిఐటియు సంయుక్తంగా కళారూపాలను, నాటికలను ప్రదర్శించారు. అఖిలభారతం మహాసభల విజయవంతం కోసం న్యూ సిటీ పరిధిలో మాస్ ఫండ్ క్యాంపెయిన్ చేసిన రూ.50 వేలు జిల్లా కమిటీకి చెక్కు రూపంలో అందించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.గోపాల్, నగర ఉపాధ్యక్షులు రాముడు, సుధాకరప్ప, ఏసు రాజు, సహాయ కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఓబులేష్ నాయకులు గోవింద శ్రీనివాసులు ప్రజా కళాకారుడు మహమ్మద్ మియా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బసవరాజు, నాగరాజు, నాయకులు నోమేశ్వరి, బజారి, బతుకన్న, లక్ష్మీ సరిత తదితరులు పాల్గొన్నారు.

మహాసభల విజయవంతానికి నగర కమిటీ సేకరించిన విరాళాన్ని ఇస్తున్న నాయకులు

సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

- 4న 2026క్యాలెండర్ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పోరేషన్

రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎపి రజక వృత్తిదారుల సంఘం కర్నూలు న్యూ సిటీ కమిటీ సమావేశం వీరనారి చాకలి ఐలమ్మ భవనం నందు న్యూ సిటీ అధ్యక్షుడు సి.రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖర్, జిల్లా ట్రెజరర్ సిహెచ్ శ్రీనివాసులు, న్యూ సిటీ కార్యదర్శి సి.శేషాద్రిలు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలు రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామన్నారు. రజక అభివృద్ధి-సంక్షేమ కార్పోరేషన్ ద్వారా బడ్జెట్లో కేటాయించిన నిధులను రజకుల అభివృద్ధికి ఖర్చు చేస్తామని, ఆదరణ 3 పథకం ద్వారా రజకులకు ఆధునిక పనిముట్లు అందజేస్తామన్నారు. 50 యేళ్ల వయసు పూర్తయిన ప్రతి రజక వృత్తిదారునికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న హామీలను అమలు జరపాలన్నారు. నాల్గవ తేదీ ఒకటవ నెల ఆదివారం ఉదయం 10 గంటలకు 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా సభను జయప్రదం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో నగర కమిటీ సభ్యులు ఎల్లయ్య, మద్దిలేటి, కర్రన్న, శ్రీనివాసులు, హరి, రమేష్, కిషోర్, రాఘవేంద్ర, వీరేష్, పెద్ద దస్తగిరి, వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖర్

సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

- సొసైటీ చైర్మన్ ఆకులు ఆనంద్

ప్రజాశక్తి-మద్దికేర : సొంత నిధులతో మద్దికేర నుండి బొమ్మనపల్లి వెళ్లే రోడ్డుకు మద్దికేర సొసైటీ చైర్మన్ ఆకుల ఆనంద్ మరమ్మతులు చేయించాడు. రోడ్డు గుంతలమయం కావడంతో ద్విచక్ర వాహనదారులకు ఎంతో ఇబ్బందికరంగా ఉండేది. బొమ్మనపల్లి నుండి మద్దికేరకు వెళ్లే రాకపోకులకు ఇబ్బందిగా ఉండడంతో ఆకుల ఆనంద్ సొంత డబ్బులతో గుంతలు పడ్డ రోడ్డుకు, మట్టిని వేయించి మరమ్మతులు చేయించారు. రోడ్డును మరమ్మతులు చేయించడంతో బొమ్మనపల్లి ఎడవలి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

రైలు ఢీకొని చిరుత పులిమృతి

ప్రజాశక్తి-కౌతాళం

ఆదోని కోసిగి రైల్వే స్టేషన్ల మధ్యలో ఉన్న కుప్పగల్లు స్టేషన్ సమీపంలో రైలు ఢీకొనడంతో చిరుత పులి మృతి చెందింది. మంగళవారం కుప్పగల్లు రైల్వే స్టేషన్ మీదుగా ఆదోని వైపు వెళ్తున్న రైలు రైల్వే బ్రిడ్జ్ దాటిన తర్వాత చిరుత పులిని ఢీ కొట్టింది. దీంతో చిరుత పులి అక్కడికక్కడే మృతి చెందింది. రైలు ఢీకొన్న విషయాన్ని స్థానికులు రైల్వే స్టేషన్ అధికారులకు తెలియజేయడంతో వారు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. గత కొంతకాలంగా కోసిగి, కౌతాళం ప్రాంతాలలో చిరుతపులి సంచారం అధికంగా ఉంది. అయితే అటవీశాఖ అధికారులు చిరుతపులి సంరక్షణకు చర్యలు తీసుకోకపోవడంతో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. అంతేకాక మూగజీవాలను చిరుతలు తింటూ ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిరుతపులులను సంరక్షణ కేంద్రానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు.



రైతు దినోత్సవంలో విద్యార్థుల నృత్య ప్రదర్శన

నాగార్జున విద్యానిలయంలో రైతు దినోత్సవం

ప్రజాశక్తి -కోడుమూరు

కోడుమూరు నాగార్జున విద్యా నిలయంలో రైతు దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు హేమాద్రిరెడ్డి, వైసిపి నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హేమాద్రి రెడ్డి రైతుకష్టాల గురించి తెలియజేసి రైతులకు ప్రభుత్వాలు అండగా నిలవాలని అన్నారు. ప్రవీణ్ మాట్లాడుతూ రైతు దేశానికి , ప్రపంచానికి అన్నం పెట్టే అన్నదాత అని అన్నారు. డైరెక్టర్లు నాగార్జున యాదవ్ రైతులకు సహకార సంఘాలు, ప్రజలు వాళ్ళను కష్ట సమయాల్లో ఆదుకోవాలని అన్నారు. ఎద్దుల సూర్యారెడ్డి మాట్లాడుతూ రైతులు దేశానికి మరొక సైనికులు అని అన్నారు. ఎద్దుల యశస్విని మాట్లాడుతూ ఈరోజు మన ఐదు వేళ్ళు నోటిలోకి పోతున్నాయి అంటే అది రైతు వల్లనే, మన దేశాన్ని కాపాడే జవాన్ ఎంత ముఖ్యమో మనకు అన్నంపెట్టె రైతు కూడా అంతే ముఖ్యమని జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని విద్యార్థులతో పలికించారు. కార్యక్రమంలో విద్యార్థులు రైతు వేషధారణలో వచ్చి డాన్సులు, స్కిట్లు రైతుల కష్టాలు కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారం

- సమయపాలన పాటించని పిడిఒలకు మెమో - ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - నందవరం

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న సందీప్

ఇబ్రహీంపురం గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్యను అధికారులు పరిష్కరించారు. మంగళవారం ప్రజాశక్తి ప్రచురించిన 'సమయపాలన ఎక్కడ..?' కథనానికి అధికారులు స్పందించారు. డిప్యూటీ ఎంపిడిఒ సందీప్ మంగళవారం ఉదయం నుంచే ఇబ్రహీంపురం గ్రామంలో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. కాలువల్లో పేరుకుపోయిన డ్రైనేజీని జెసిబి సహాయంతో తొలగించారు. ఎస్సీ కాలనీలో ఈనెల 27న పారిశుధ్య పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నెలలుగా చెత్తాచెదారం పేరుకుపోయి గ్రామం దుర్గంధం తయారయిందని ప్రజాశక్తి దినపత్రిక ప్రచురించిన కథనంతో సమస్య పరిష్కారమైందని గ్రామస్తులు తెలిపారు. ప్రజాశక్తి విలేకరిని అభినందించారు. మాచాపురం గ్రామంలో బుధవారం పారిశుధ్య పనులు చేపడతామని డిప్యూటీ ఎంపిడిఒ తెలిపారు. డిపిఒ గౌతమి, నాయకులు ప్రకాష్ పాల్గొన్నారు.

సమయపాలన పాటించని పిడిఒలకు మెమో జారీ : ఎంపిడిఒ పుల్లయ్య

సమయపాలన పాటించని మాచాపురం, ఇబ్రహీంపురం పిడిఒలకు మెమో జారీ చేశారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను కూడా త్వరగా పరిష్కరిస్తాం.

సేవకు సముచిత స్థానం

- టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఫక్రుద్దీన్

గుడిసె ఆది కృష్ణమ్మను సన్మానిస్తున్న మైనార్టీలు

ప్రజాశక్తి - ఆదోని

పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం దక్కుతుందని కృష్ణమ్మకు పదవి కేటాయించడంతో మరోసారి రుజువైందని టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గద్దా ఫక్రుద్దీన్ తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గుడిసె ఆది కృష్ణమ్మను మంగళవారం ఆమె స్వగృహంలో మైనార్టీ సెల్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 20 ఏళ్లుగా టిడిపి కోసం అహర్నిశలు కృషి చేసిన కృష్ణమ్మను టిడిపి జిల్లా అధ్యక్షులుగా నియమించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. టిడిపితోనే సామాజిక న్యాయం సాధ్యమన్నారు. కష్టపడిన కార్యకర్తలను గుర్తించి పార్టీలో భాగస్వామ్యం కల్పించడంలో చంద్రబాబు, లోకేష్ సాటి లేరని నిరూపించుకున్నారని తెలిపారు. పార్టీలో 8 మంది బీసీలు, 11 మంది ఓసీలు, నలుగురు ఎస్సీ, మైనార్టీ ఒకరు, ఎస్టీ ఒకరు, ఐదుగురు మహిళలకు జిల్లా అధ్యక్ష పదవులు దక్కాయన్నారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ప్రతి ఒక్కరూ పని చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కృష్ణమ్మ సూచించారు. ఎంహెచ్‌పిఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ హుసేనామత్, మహ్మద్, హనీఫ్, షేక్ అబ్దుల్ హదీర్, సద్దాం హుస్సేన్, జిలాన్ బాష ఉన్నారు.

వికలాంగుల సంక్షేమానికి కూటమి పెద్దపీట

- టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి - భవిత సెంటర్ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - మంత్రాలయం

వికలాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక జూనియర్ కళాశాల పక్కన ఉన్న ప్రాథమిక పాఠశాల వద్ద ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.30 లక్షలతో భవిత సెంటర్‌కు టిడిపి యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి, ఎంఇఒ రాఘన్నతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వికలాంగుల సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. సమగ్ర శిక్షణ ఇంజినీరింగ్ రంగరాజు, బంగారప్ప, భీమేష్, ఐఆర్‌టి కల్యాణి, కల్లుదేవకుంట సహకార డైరెక్టర్ మాలపల్లి లక్ష్మన్న, మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్, టిడిపి పట్టణ ఇన్‌ఛార్జీ వరదరాజులు, టిడిపి నాయకులు రాఘవేంద్ర, మల్లికార్జున పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న రాఘవేంద్రరెడ్డి

ఇంటి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

- కలెక్టర్ డాక్టర్ సిరి

ప్రజాశక్తి - కోసిగి

రూఫ్ లెవెల్, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్న ఇంటి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి.. వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. మంగళవారం కోసిగి సచివాలయం-4ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ... రూఫ్ లెవెల్, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారులతో మాట్లాడి వారికి అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోసిగిలో ఉన్న హౌసింగ్ లే అవుట్‌లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా అని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసే సమయంలో ఎటువంటి సమస్యలు గుర్తిస్తున్నారు, పారిశుధ్యం ఏ విధంగా ఉంది, మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉందని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇంటి పన్ను వసూళ్లపై ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారిని ఆదేశించారు. మండలంలోని చింతకుంట గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ, తాగునీరు, వీధి దీపాల సదుపాయాలపై ప్రజలతో మాట్లాడారు. వారానికి ఎన్ని రోజులు చెత్త సేకరణ కోసం పారిశుధ్య సిబ్బంది వస్తున్నారని, పింఛను ఇచ్చే సమయంలో సచివాలయ సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారా అని అడిగారు. చెత్త సేకరణ కోసం పారిశుధ్య సిబ్బంది రోజూ వస్తున్నారని, పింఛను ఇచ్చే సమయంలో సచివాలయ సిబ్బంది డబ్బులు వసూలు చేయడం లేదని ప్రజలు తెలిపారు. అంగన్వాడీ కేంద్రం నిర్మాణం పూర్తయ్యే దశలో ఉందని, కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇంటి పట్టాలు కావాలని ప్రజలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీఇచ్చారు. అనంతరం ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుడు బసన్న గౌడ్ గృహాన్ని కలెక్టర్ సందర్శించి, నాణ్యతను పరిశీలించారు. అనంతరం బీసీ హాస్టల్‌ను సందర్శించారు. హాస్టల్ నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లో సక్రమంగా భోజనం అందించినందుకు వార్డెన్ గోపాల్, విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నందుకు వాచ్‌మేన్ రామయ్యపై చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణ సక్రమంగా చేయని అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖాధికారి శ్రీనివాస్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని బీసీ సంక్షేమ అధికారిని ఆదేశించారు. హౌసింగ్ పీడీ చిరంజీవి, డిపిఒ భాస్కర్, కోసిగి తహశీల్దార్ వేణుగోపాల్ శర్మ, ఎంపిడిఒ మహబూబ్ బాషా, హౌసింగ్ డిప్యూటీ ఇంజినీర్ లాల్ స్వామి, ఎఇ స్వరూప్, గ్రామీణ నీటి పారుదల శాఖ తిమ్మరాజు పాల్గొన్నారు.

హౌసింగ్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సిరి

హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఠాధిపతులు

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పీఠాధిపతులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక శ్రీమఠంలో మల్లెల గ్రూప్స్ అధినేత, విప్రబాంధవ సంఘం నాయకులు మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, సంఘం అధ్యక్షులు గురురాజ రావులు పీఠాధిపతులకు పూలమాలలు వేసి పండ్లను అందజేశారు. అనంతరం పీఠాధిపతుల చేతుల మీదుగా కర్ణాటకకు చెందిన శ్రీనివాస కల్యాణం సేవా సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ... పీఠాధిపతుల ఆశీస్సులతో 15 ఏళ్లుగా శ్రీమఠంలో మల్లెల గ్రూప్స్, విప్ర బాంధవ సంఘం నుంచి కర్ణాటకకు చెందిన శ్రీనివాస కల్యాణ సేవా సమితి క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో మల్లెల గ్రూప్స్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు మానవత్వంతో కూడిన సేవలు చేయడం అభినందనీయమని, వరదల సమయంలో ఆల్ఫ్రెడ్ రాజు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ముత్తు సుమాల, బాలు, మహేష్, సతీష్, సుమంత్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని చిరుత మృతి

ప్రజాశక్తి - కౌతాళం

ఆదోని, కోసిగి రైల్వే స్టేషన్ల మధ్యలో ఉన్న కుప్పగల్లు స్టేషన్ సమీపంలో రైలు ఢీకొనడంతో చిరుత పులి మృతి చెందింది. మంగళవారం కుప్పగల్లు రైల్వే స్టేషన్ మీదుగా ఆదోని వైపు వెళ్తున్న రైలు రైల్వే బ్రిడ్జ్ దాటిన తర్వాత చిరుత పులిని ఢీ కొట్టింది. చిరుత పులి అక్కడికక్కడే మృతి చెందింది. రైలు ఢీకొన్న విషయాన్ని స్థానికులు రైల్వే స్టేషన్ అధికారులకు తెలియజేయడంతో వారు అటవీ శాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. గత కొంతకాలంగా కోసిగి, కౌతాళం ప్రాంతాల్లో చిరుతపులి సంచారం అధికంగా ఉంది. అటవీ శాఖాధికారులు చిరుత పులి సంరక్షణకు చర్యలు తీసుకోకపోవడంతో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. మూగజీవాలను చిరుతలు తింటూ ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చిరుతపులుల సంరక్షణ కేంద్రానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

కుప్పగల్లు స్టేషన్ సమీపంలో రైలు ఢీకొనడంతో మృతి చెందిన చిరుత పులి

జిల్లా ఏర్పాటుకు నివేదిక ఇవ్వాలి

- డిఆర్‌ఒకు జెఎసి నాయకుల వినతి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని జిల్లాను ప్రభుత్వం ప్రకటించేలా నివేదిక సమర్పించాలని జిల్లా సాధన కమిటీ జెఎసి నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తి గౌడ్ కోరారు. మంగళవారం కర్నూలులో డిఆర్‌ఒ నారాయణమ్మను కలిసి జిల్లా ఆవశ్యకత గురించి విన్నవించారు. వారు మాట్లాడుతూ... ఆదోని ప్రజల అభిప్రాయ సేకరణ కోసం మంత్రివర్గ ఉప సంఘం రాకుండా తమ ప్రాంత వాసుల మనోభావాలను దెబ్బ తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. మండలాల విభజన కంటే ముందు ఆదోనిని జిల్లాగా చేయాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని, ఏకపక్ష నిర్ణయాలతో తమ ప్రాంతానికి అన్యాయం జరుగుతోందని చెప్పారు. విన్నపాన్ని కలెక్టర్‌కు నివేదిస్తామని డిఆర్‌ఒ హామీ ఇచ్చారు.

డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కృష్ణమ్మను సన్మానిస్తున్న నాయకులు

టిడిపితోనే సామాజిక న్యాయం

- టిడిపి నాయకులు మహాదేవ నాయుడు

ప్రజాశక్తి - కౌతాళం

టిడిపితోనే సామాజిక న్యాయం సాధ్యమని టిడిపి ఉరుకుంద గ్రామ నాయకులు మహాదేవ నాయుడు, నరసన్న, చిరంజీవి, పొట్లయ్య, ఎల్లప్ప తెలిపారు. మంగళవారం టిడిపి జిల్లా అధ్యక్షులు కృష్ణమ్మకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం దక్కుతుందని, కృష్ణమ్మకు పదవి కేటాయించడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. 20 ఏళ్లుగా టిడిపి కోసం అహర్నిశలు కృషి చేసిన కృష్ణమ్మను టిడిపి జిల్లా అధ్యక్షులుగా నియమించడం సంతోషించదగ్గ విషయమన్నారు. కష్టపడిన కార్యకర్తలను గుర్తించి పార్టీలో భాగస్వామ్యం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేషకు ఎవరూ సాటిరారని తెలిపారు.

కూటమితోనే గ్రామాలాభివృద్ధి

- టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసులు, కరివేముల గోవిందు

ప్రజాశక్తి - చిప్పగిరి

భూమి పూజ చేస్తున్న టిడిపి నాయకులు

చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో ప్రతి గ్రామమూ అభివృద్ధి పథంలో పయనిస్తోందని టిడిపి సీనియర్ నాయకులు, సాగునీటి సంఘం మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు, కరివేముల గోవిందు తెలిపారు. మంగళవారం బెల్డోన గ్రామంలో టిడిపి ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శివప్రసాద్ ఆదేశాల మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎక్కడ ఎక్కువ సమస్య ఉందో తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామంలోని ప్రధాన సమస్య అయిన సిసి రోడ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో మాట్లాడి వేగవంతం చేసినందుకు వైకుంఠం జ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామాలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. పంచాయతీ కార్యదర్శి సురేంద్ర, భీమ లింగ, గోపాల్ పాల్గొన్నారు.

జిల్లా ఏర్పాటుతోనే ఆదోని అభివృద్ధి

- ఎపియుడబ్ల్యుజె నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

జిల్లా ఏర్పాటుతోనే ఆదోని అభివృద్ధి సాధ్యమని ఎపియుడబ్ల్యుజె తాలూకా అధ్యక్షులు బత్తిని మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి హుస్సేన్ తెలిపారు. ఆదోని జిల్లా చేయాలని జిల్లా సాధన జెఎసి కోట్ల కూడలిలో చేపట్టిన రిలే దీక్షలో ఎపియుడబ్ల్యుజె నాయకులు కూర్చున్నారు. మంగళవారం దీక్షలను జెఎసి నాయకులు రఘురామయ్య, టి.వీరేష్, లలిత, జితేంద్ర, కృష్ణమూర్తి గౌడ్, కుంకనూరు వీరేష్, కోదండ, దస్తగిరి, ఎపి ఎన్‌జిఒ తాలూకా అధ్యక్షులు ఉషారాణి ప్రారంభించి మాట్లాడారు. ఆదోని పశ్చిమ ప్రాంత అభివృద్ధిని పాలకులు విస్మరించారన్నారు. ఆదోని రెండో ముంబయిగా పూర్వ వైభవం రావాలంటే ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం సస్యశ్యామలం కావాలన్నా, వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలన్నా, విద్య, వైద్యం అందాలన్నా, వలసలు ఆగాలన్నా పశ్చిమ ప్రాంత ప్రజల కలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఎపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు ఆరెకల్ దేవదాసు మాట్లాడుతూ... ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులు సైతం జిల్లా కోసం పోరాడుతున్నారని తెలిపారు. దీక్షలో సీనియర్ జర్నలిస్టులు మూర్తిస్వామి, విజయేంద్రనాథ్ ప్రసాద్, రాము, రవికుమార్, దశరథ రాముడు, చిన్న, మహేష్, వీరేష్, రవి, వెంకటేష్, రంగన్న, నరసింహులు, గిరిబాబు, రామాంజనేయులు, బషీర్, షాషా, లతీఫ్, వెంకటేష్, భాస్కర్, శ్రీనివాసులు, నాగరాజు, ధనుంజయ్ కూర్చున్నారు. వీరికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవి శెట్టి ప్రకాష్, కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి, ఆలూరు ఎపియుడబ్ల్యుజె నాయకులు స్వరూప్ కుమార్, రాజేష్, బార్ అసోసియేషన్ నాయకులు నాగేంద్రయ్య, హుస్సేన్ సాని సంఘీభావం తెలిపారు. బిజెపి నాయకుడు రమేష్ యాదవ్ నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు.

దీక్షలో కూర్చున జర్నలిస్టులు

సర్వే నెంబర్ 292లో ఎలాంటి కబ్జా జరగలేదు

- కె.జనార్దన్ ఆచారి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తాను భూకబ్జా చేశానని ఆరోపణలు చేస్తూ కలెక్టరేట్ ముందు ధర్నా చేశారని, అవి అసత్య ఆరోపణలని కె.జనార్దన్ ఆచారి తెలిపారు. రేడియో స్టేషన్ సమీపంలోని తమ పొలంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. తమ పూర్వీకులకు చెందిన ఈ భూమి అనేక సంవత్సరాల నుండి తమ ఆధీనంలోనే ఉందన్నారు. తన పరువు ప్రతిష్టలను భంగం కలిగే విధంగా ధర్నా చేశారన్నారు. ఫేక్ డాక్యుమెంటల్‌తో ఆందోళన చేయడం చూస్తుంటే వారిని భయభ్రాంతులకు గురిచేసే విధంగా ఉందన్నారు. కోర్టులో ఉన్న సమస్యను కోర్టు తీర్పులు రాక ముందే మమ్ములను కబ్జా కోర్లు అని చిత్రీకరించే విధంగా ఆందోళన చేశారన్నారు. కల్లూరు మండలం కల్లూరు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 292లోని భూమి 1913కి ముందు 3.95 సెంట్ల భూమి ఇనాం భూమి అహ్మద్ ఉసేన్ ఖాద్రీ పేరున ఉంటే 1913 అహ్మద్ ఉసేన్ ఖాద్రీ ద్వారా కొనుగోలు చేసి అప్పటి జిల్లా కలెక్టర్ ద్వారా 1914లో తమ పూర్వీకులు అయిన కేశ్వాచరికి రైతువారి పట్టా తీసుకున్నారన్నారు. అప్పటి నుండి తమ స్వాధీనంలో ఉన్న భూమిని సాగు చేసుకుంటూ ఉన్న ప్రస్తుతం ఉలువల పంట వేశామని తెలిపారు. మాకు సంబంధించిన పొలంలో ఎలాంటి హక్కులు లేకున్నా మేము ప్లాట్లు కొనుగోలు చేశామని చెబుతూ కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేయడం చూస్తుంటే మమ్ములను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తన పరువుకు నష్టం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

మాట్లాడుతున్న జనార్దన్‌రెడ్డి

దుష్ప్రచారాలు చేస్తే సహించేది లేదు

- వైసిపి కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

తాను పార్టీ మారుతున్నానని, బిజెపి-జనసేనలో చేరుతున్నాననే పుకార్లు, తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని వైసిపి కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక మండిపడ్డారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో వైసిపికి, తనకు పెరుగుతున్న ప్రజల విశ్వాసం, కార్యకర్తల అండ, నాయకుల ప్రేమను చూసి ఓర్వలేక, కొంతమంది దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని తెలిపారు. తాను వైసిపి సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నానని, జగన్మోహన్ రెడ్డి తనపై పెట్టుకున్న నమ్మకమే తన రాజకీయ జీవితానికి బలమని చెప్పారు. సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, వైసిపి పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, మధుబాబు, మల్లికార్జున, శివ, మల్లేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బుట్టా రేణుక

నీలకంఠేశ్వరుని దర్శించుకున్న మాజీ ఎంపీ బుట్టా

పట్టణంలోని ప్రసిద్ధ శ్రీనీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎంపీ బుట్టా రేణుక ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనవరి 5న జరగబోయే నీలకంఠేశ్వర స్వామి మహా జాతర రథోత్సవం సందర్భంగా రథం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, వైసిపి సీనియర్ నాయకులు కెఆర్.రామకోటేశ్వర్ రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, చేనేత జిల్లా అధ్యక్షులు ఎంకె.శివప్రసాద్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు నాయుడు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యకర్త సభ్యులు కోరిశెట్టి మధుబాబు, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ శివ నీలకంఠ, డాక్టర్స్ విభాగం నందవరం మండల అధ్యక్షులు నరహరి రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షులు లతా రెడ్డి, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బోయ రాజు, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శులు గడ్డం అంజి, కరే రాము, పట్టణ కార్యదర్శులు గురువ మా బాష, జెరుబండి రఘువీర, 2వ వార్డు ఇన్‌ఛార్జీ చంద్ర, మాజీ కౌన్సిలర్ మల్లి, దైవందిన్నె నాగరాజు, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి బోయ బజారి, మిట్ట సోమాపురం నరసింహులు, కోటేకల్ పాపన్న, ఇబ్రహీం, తిమ్మాపురం వీరాంజనేయులు, బనవాసి ఫారం రాజ్ కుమార్, కనకవీడు చంద్రశేఖర్ ఆచారి, రవి కుమార్, బండారి యోహాను, బండారి అనూక్, కదిరికోట ప్రేమ్ సాగర్, బండారి చక్రవర్తి, నెరడుప్పల బూత్ అధ్యక్షులు ఉసేనప్ప, పట్టణ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు మంజునాథ్ పాల్గొన్నారు.

ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

జిల్లా పశ్చిమ ప్రాంతం ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేయాలని రాయలసీమ జెఎసి నాయకులు టీచర్ నాగన్న, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసప్ప, వైసిపి నాయకులు స్వామిదాస్, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు కెఎం.ఉసేనప్ప డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బనవాసి గ్రామంలో ధర్నా చేపట్టారు. బనవాసి గ్రామస్తులు కురువ దేవేంద్రప్ప, మాల నాగన్న, మాల అనుమప్ప, మాల చిన్న రాముడు, పింజరి మాబు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

శ్మశాన భూమి కబ్జా చేసినట్లు నిరూపిస్తే

రాజకీయ సన్యాసం తీసుకుంటాం

- మా పేరు మీద ఉన్న భూమికి పూర్తి ఆధారాలున్నాయి

- వైసిపి రాష్ట్ర కార్యదర్శి జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

శ్మశాన భూమి కబ్జా చేసినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటామని మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కుమారుడు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎర్రకోట చెన్నకేశవరెడ్డి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో శ్మశాన భూమి కబ్జా చేసి విక్రయించారంటూ వైసిపి కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక, ఆమె భర్త బుట్టా శివ నీలకంఠలు చేసిన ఆరోపణలు అవాస్తవమని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పారు. పట్టణంలో సర్వే నెంబర్ 171ని 1996లో సబ్ డివిజన్ చేశారని, 2.87 ఎకరాలను సబ్ డివిజన్ చేశారని తెలిపారు. అందులో సర్వే నెంబర్ 171/ఎ, 171/బి సబ్ డివిజన్ చేశారని చెప్పారు. 171/బిలో 72 సెంట్లు శ్మశాన వాటికకు, 33 సెంట్లు విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి, 72 సెంట్లలో సీతారామాంజనేయ దేవాలయం, వికలాంగులకు, మరో గుడి నిర్మాణం చేపట్టారని తెలిపారు. మైనారిటీ కాలనీ కాలనీకి వెళ్లేందుకు 42 సెంట్లు కేటాయించారని చెప్పారు. సర్వే నెంబర్ 171/ఎలో ఉన్న 66 సెంట్లు గడిగే ఏకాంబరప్ప భార్య గంగమ్మ 1996లో కొనుగోలు చేశారని, ఆమె కుమారుడు రామలింగప్పకు రాసి ఇచ్చారని గుర్తు చేశారు. ఆయనకు ఉన్న ముగ్గురు కుమారులు కె.రమేష్, కె.నాగేష్, కె.శంకర్‌లో తండ్రి ద్వారా వచ్చిన ఆస్తిని విక్రయించుకున్నారని తెలిపారు. అందులో 50 సెంట్ల భూమిని 2016లో మహ్మద్ అబ్దుల్ రావుఫ్ అనే వ్యక్తికి విక్రయించారని, ఆ భూమికి సంబంధించి ఆయన పట్టాదార్ పాస్ పుస్తకం చేయించుకోవడంతో పాటు ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారని చెప్పారు. మిగిలిన 16 సెంట్లను కుమ్మరి వెంకటేష్, మాల నరసన్నకు 2020లో రామలింగప్ప కుమారులు విక్రయించారని తెలిపారు. మహ్మద్ అబ్దుల్ రావుఫ్ కొన్న భూమి 50 సెంట్లను 2021లో పట్టణానికి చెందిన కబీర్‌కు జిపి చేసి విక్రయించారని చెప్పారు. కబీర్ నుంచి 50 సెంట్ల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి మునగాల సుధాకర్ రెడ్డి 2021లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. మునగాల సుధాకర్ రెడ్డి నుంచి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డికి 2023లో 25 సెంట్ల భూమిని మాత్రమే కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. కుమ్మరి వెంకటేష్, మాల నరసన్న నుంచి ఒక్కొక్కరు 6.50 సెంట్ల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. తాను 25 సెంట్ల భూమిని, 6.50 సెంట్ల భూమిని కొనుగోలు ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు చెప్పారు. ఎవరిని బెదిరించి, అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం, ఆక్రమణ చేయలేదన్నారు. మొత్తం 31.50 సెంట్ల భూమిని భూ యజమానుల నుంచే కొనుగోలు చేశామని తెలిపారు. శ్మశాన వాటిక భూమిని కబ్జా చేయలేదన్నారు. సుధాకర్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి

ఎమ్మెల్యే బీవీకి మంత్రి పదవి ఇవ్వాలి

- సింగిల్ విండో ప్రెసిడెంట్ రామాంజనేయులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

మాట్లాడుతున్న రామాంజనేయులు

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రజాపతుల కమిటీ సభ్యులు బీవీ.జయనాగేశ్వర రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని గోనెగండ్ల సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్వి.రామాంజనేయులు కోరారు. మంగళవారం గోనెగండ్లలోని సహకార సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. బీవీ.జయనాగేశ్వర రెడ్డి నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారని, ఆయన తండ్రి కీర్తిశేషులు బీవీ.మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ స్పందించి బీవీకి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

ఎమ్మిగనూరునే జిల్లాగా ఏర్పాటు చేయాలి : రాష్ట్ర ప్రభుత్వం ఆదోనిని కాకుండా ఎమ్మిగనూరునే జిల్లాగా ప్రకటించాలనే ఎమ్మెల్యే బీవీ వాదనతో తాము ఏకీభవిస్తున్నామని తెలిపారు. ఆదోనితో పోల్చుకుంటే అన్ని రకాలుగా జిల్లా ఏర్పాటుకు అవసరమైన భూమి, నీరు, ఇతర అన్ని మౌలిక వసతులూ ఎమ్మిగనూరులో పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. అడ్వకేట్ వెంకటేశ్వర్లు, బాబు నాయుడు పాల్గొన్నారు.

చేనేతల సమస్యల పరిష్కారానికి ఉద్యమం

- సంఘం తాలూకా కార్యదర్శి కాలప్ప

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని ఎపి చేనేత కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి బి.కాలప్ప పేర్కొన్నారు. మంగళవారం సిఐటియు కార్యాలయంలో చేనేత కార్మిక సంఘం సమావేశం అధ్యక్షులు కె.లక్ష్మన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కాలప్ప, లక్ష్మన్న మాట్లాడారు. దేశంలో వ్యవసాయం తర్వాత చేనేత రంగంపై ఆధారపడిన కార్మికుల జీవన ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు దెబ్బతిన్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు తగిన బడ్జెట్ కేటాయించడం లేదని, చేనేతల పట్ల వివక్ష చూపిస్తున్నారని విమర్శించారు. కేవలం ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం, తర్వాత అమలు చేయడం లేదని మండిపడ్డారు. చేనేత కార్మికుల మగ్గాలకు 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, నేటికీ అమలు కాలేదని తెలిపారు. 50 ఏళ్ల ఉన్న వారికి పింఛను సౌకర్యం కల్పిస్తామని.. మూడు సెంట్ల స్థలం ఇచ్చి చేనేత షెడ్డు నిర్మిస్తామని హామీఇచ్చారని గుర్తు చేశారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత కార్మికుల సర్వే కరపత్రం విడుదల చేశారు. చేనేత సంఘం ఉపాధ్యక్షులు కె.కృష్ణ, శ్రీనివాసులు, బి.కృష్ణమూర్తి, కె.శివ, బి.బడేసాబ్, సి.బసవరాజు, బి.వెంకటేశులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఐ సతీష్ కుమార్

విధుల్లో ప్రతిభకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి - చిప్పగిరి

విధుల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బంది ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. మండలంలోని దేగులపాడులో కలకలం సృష్టించిన గంజాయి సాగును పోలీసులు గుర్తించి.. సిబ్బందితో గ్రామంలోకి వెళ్లి పరిశీలించారు. గంజాయి మొక్కలను గుర్తించి తీసుకొచ్చిన పోలీసుల ప్రతిభను ఎస్పీ విక్రాంత్ పాటిల్ గుర్తించి మంగళవారం డీఎస్పీ వెంకటరామయ్య సమక్షంలో ఎస్పీ కార్యాలయంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. అందుకున్న వారిలో ఎస్ఐ సతీష్ కుమార్, పోలీసులు ఖాదర్ వలీ, మహబూబ్ బాషా, షబ్బీర్, శంకర్ ఉన్నారు.

ఆదోని మండలంలోనే ఉంచాలి

- టిడిపి సీనియర్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి

రెండో రోజూ దీక్ష చేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - ఆదోని

కొత్తగా ఏర్పాటు కానున్న పెద్దహరివాణంలో తమ గ్రామాలు విలీనం చేయరాదని టిడిపి సీనియర్ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, రామస్వామి నాయుడు తెలిపారు. 16 గ్రామాలను ఆదోనిలో ఉంచాలని రెండో రోజూ మంగళవారం దీక్ష సాగింది. ఈ దీక్షలో నారాయణపురం షాషావలీ, ఢణాపురం మల్లికార్జున, మదిరే గోవిందు, తిక్కన, కడితోట వీరేష్, గనేకల్ ఉరప్ప, శేషన్న, సంతేకుడ్లూరు ఎల్లప్ప, బలాదూరు హుస్సేని, చాగి రాముడు, ప్రసాద్, హెచ్.లింగప్ప, మదిరే శ్రీనివాస్ కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాల విలీనం అశాస్త్రీయంగా ఉందని, సౌకర్యవంతంగా ఉండాలంటే తమ గ్రామాలు ఆదోని మండలంలోనే ఉండాలని కోరారు.

ఆదోని జిల్లాతోనే ఎమ్మిగనూరు అభివృద్ధి

-14వ రోజూ దీక్షలకు వైసిపి మద్దతు



సంఘీభావం తెలుపుతున్న ధరణీధర్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఆదోని జిల్లాతోనే ఎమ్మిగనూరు అభివృద్ధి చెందుతుందని వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై.ధరణీధర్‌రెడ్డి తెలిపారు. ఆదోని జిల్లా సాధన జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 14వ రోజుకు చేరాయి. దీక్షలో కూర్చున్న విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల నాయకులు శేఖర్, కమల గణేష్, సత్యారెడ్డి, ఉదయ్, ఆఫ్రిద్, ఖాజా, మహేంద్ర, రఘు, కృష్ణ, ఎల్లప్ప, బతకన్నకు ధరణీధర్ రెడ్డి పూలమాలలు వేసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదోనిని జిల్లాగా ప్రకటిస్తే ఎమ్మిగనూరు నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇక్కడ ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఆదోని జిల్లాతో ఎమ్మిగనూరు ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఏసేపు, సత్తన్న, విష్ణు, అనిల్, రఘురాం పాల్గొన్నారు.

'కాకతీయ'లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని మద్దూరు నగర్‌లోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ ఎం సుమతి, హెడ్ మాస్టర్ రామస్వామి క్రిస్మస్ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. చిన్నారులు క్రిస్మస్ నృత్యాలతో అలరించారు. 'తార వెలసింది.. ఆ నింగిలో ధరణి మురిసింది' అంటూ చిన్నారులు చేసిన నత్యం ఆకట్టుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన బాండాగారానికి విఘ్నాలెన్నో

-పుస్తకాలకు చెదలు -కూలడానికి సిద్ధంగా గ్రంథాలయ భవనం -గాడి తప్పిన గ్రంథాలయ పన్ను

శిథిలావస్థలో కోడుమూరు గ్రంథాలయ భవనం

ప్రజాశక్తి -కోడుమూరు

విజ్ఞానపు భాండాగారాలుగా గ్రంథాలయాలు ఎంతో ప్రసిద్ధి. వీటిని ఆధునిక దేవాలయాలుగా మిక్కిలి కొనియాడతాం. గ్రంథాలయం పదం వింటేనే ప్రపంచంలోనే మేధావులై అంబేద్కర్ లాంటి వారు గుర్తుకు వస్తారు. ప్రజలకు విజ్ఞానాన్ని అందించాల్సిన గ్రంథాలయం పాలకుల నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరుకుంది. మరమ్మతుకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో పాఠకులకు సరైన రీతిలో సేవలందించలేకపోతోంది. ఈనేపథ్యంలో కోడుమూరు గ్రంథాలయంపై ప్రత్యేక కథనం....

కోడుమూరులో గ్రంథాలయం ప్రారంభించి దాదాపు 60 సంవత్సరాలు దాటింది. తొలిసారిగా సంతలో ఏర్పాటు చేశారు. దాని తర్వాత పుండుకూరకట్ట వద్ద, చివరగా వెటర్నిటీ హాస్పిటల్ స్థానంలోనే ఇప్పుడున్న పాత భవనంలో 2016 నుంచి గ్రంథాలయం కొనసాగుతోంది. ప్రస్తుతం రెండు ఇరుకు గదులు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగుల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు నిరుద్యోగులకు ఉపయోగపడాల్సిన విలువైన పుస్తకాలు వర్షాకాలంలో వానకు తడుస్తూ చెదలు పడుతున్న దుస్థితి నెలకొంది. గ్రంథాలయానికి పక్కా భవనం నిర్మించాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఎన్నిసార్లు కోరినప్పటికీ ఫలితం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నూతన గ్రంథాలయ నిర్మాణానికి గ్రామపంచాయతీ మూడుసార్లు తీర్మానం చేశారు. గతంలో మండలానికో గ్రంథాలయాన్ని నిర్మించారు. తరువాత వాటి బాగోగులు పట్టించుకోకపోవడంతో అవి నేడు ప్రాణాలు తీసేలా తయారయ్యాయి. కోడుమూరులో ఏర్పాటు చేసిన గ్రంథాలయం ఎప్పుడు కూలుతుందో తెలియని అయోమయ స్థితిలో ఉంది. దీంతో నిత్యం గ్రంథాలయానికి వచ్చే పాఠకులు భయాందోళనకు గురవుతున్నారు. కొంతమంది రావడం మానేశారు. ఈ గ్రంథాలయం శిథిలావస్థకు చేరి పైకప్పు నుంచి వర్షం నీరు వస్తోంది. గోడలు బీటలు వారాయి, తలుపులు, కిటికీలు దెబ్బతిన్నాయి. కిటికీలు, తలుపులకు చెదలు పట్టి ఊడిపోతున్నాయి. కరెంటు, మరుగుదొడ్లు లేవు. సంఘాల భవనాలు, రాజకీయ పార్టీల భవనాల నిర్మాణానికి లక్షలు, కోట్లు వెచ్చించే ప్రభుత్వం లైబ్రరీ నూతన భవనం కోసం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని పాఠకులు, పుస్తక ప్రియులు ప్రశ్నిస్తున్నారు.

గత ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి రూ.34 లక్షల నిధులు మంజూరు చేయగా భవన నిర్మాణం మధ్యలో ఆగిపోయింది.

8శాతం గ్రంథాలయ పన్ను ఎక్కడ?: గ్రామ పంచాయతీకి వచ్చే ఇంటి పన్నులో గ్రంథాలయ పన్ను 8 శాతం కలిపి వసూలు చేసి ప్రతి సంవత్సరం జిల్లా గ్రంథాలయ సంస్థకు గ్రామపంచాయతీ ద్వారా చెల్లిస్తారు. ఉదాహరణకు ఇంటి పన్ను రూ.70 లక్షలు వసూలు చేస్తే అందులో 8శాతం గ్రంథాలయ పన్ను అనుకుంటే రూ.5.60 లక్షలు గ్రంథాలయ పన్నుగా జమ అవుతోంది. ఈ లెక్కన కనీసం గడిచిన 10 సంవత్సరాల నుంచి తీసుకున్న దాదాపు రూ.50 లక్షల వరకు గ్రంథాలయపు పన్ను వసూలు చేసినట్టు అంచనా. నిధులు ఎన్ని లక్షలు ఉన్నప్పటికీని వాటిని ఖర్చు చేయడం లేదు. అభివృద్ధి చేయడం లేదు.

పుస్తకాల నిధి ఎక్కడ: గ్రంథాలయంలో తెలుగు, హిందీ ఆంగ్ల భాషలకు సంబంధించిన పుస్తకాలు సుమారు 6400 వరకు అందుబాటులో ఉన్నాయి. ఆరు ప్రధాన దిన పత్రికలను పాఠకుల కోసం అందుబాటులో ఉంచారు. 615 మందికి పైగా చందాదారులు ఉన్నారు విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు పత్రికలు ఇప్పటికీ భవనం పరిస్థితి మాత్రం అధ్వానంగా మారింది. గ్రంథాలయ భవనంలో దుర్వాసన వెదజల్లుతోంది. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి నూతన భవన నిర్మాణం చేపట్టాలని పాఠకులు కోరుతున్నారు.

కోడుమూరు గ్రంథాలయం అరశతాబ్దం పైగా సేవలందిస్తూ చరిత్ర గల గ్రంథాలయం ప్రస్తుత స్థితిలో సుప్తావస్థకు చేరి నిర్మాణం పూర్తిగా ధ్వంసం అయింది. దాంతో చిన్నపాటి వర్షం వచ్చిన కూడా నీరు ధారాళంగా కారుతోంది. ఇక పాలకులు అయితే మనకు ఎందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులకు పలుమార్లు శిథిలావస్థ భవనం గురించి విన్నవించినా కనీస భవనానికి మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయడం లేదు. ఇటీవల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన టిడిపి సీనియర్ నాయకులు తుగ్గలి నాగేంద్ర దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఊసే లేని ఈ- గ్రంథాలయం: ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీ నిర్మాణం 2021లో ప్రారంభమైంది. ఒక్కో లైబ్రరీ నిర్మాణానికి రూ.16 లక్షలు కేటాయించి కంప్యూటర్లు ఇంటర్నెట్ సౌకర్యాలు అందించాలని నిర్ణయించారు. నేటికీ అవి నెరవేరలేదు. నూతన గ్రంథాలయం నిర్మిస్తే టిడిపి ప్రభుత్వానికి కోడుమూరులో మంచి పేరు వస్తుందని ప్రజలు వాపోతున్నారు.

గ్రంథాలయాధికారి అశోక్ , వివరణ:

పాత గ్రంథాలయం ఉన్న స్థానంలో నూతన భవన నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు పంపారు. గ్రంథాలయ అభివృద్ధికి పైనుంచి నిధులు రాగానే నూతన భవనం నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

మహమ్మద్ ముస్తఫా, కోడుమూరు:నూతన భవనం నిర్మించాలి

గ్రంథాల అభివృద్ధికి ప్రస్తుతం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసి నూతన భవన నిర్మాణం చేపట్టాలి. తగిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలి. నిరుద్యోగులకు పోటీ పరీక్షలు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచాలి.

ఆముదాసు, కొండపేట: కోడుమూరు

అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులకు గ్రంథాలయాన్ని అందుబాటులో ఉంచాలి. భవిష్యత్తులో జరగబోయే పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

చెట్లను నరికేస్తున్నా స్పందించని అధికారులు

-నగరంలో చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి - పర్యావరణాన్ని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మొక్కలను విరివిరిగా నాటి పచ్చదనాన్ని పెంచాలని ప్రభుత్వం ఒకవైపు ఆదేశాలి ఇస్తూ ఉంటే మరోవైపు నగరంలో ఏదో ఒక పేరుతో ఉన్న చెట్లను నరికి వేస్తున్నా అడిగే అధికారే కరువయ్యారని కాలనీ ప్రతినిధి ఎన్.జయంతి, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఎస్.అన్వర్ బాష, ఇరిగినేని పుల్లారెడ్డి, యూనుస్, ఎండి యూనుస్, సివి వర్మ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం స్థానిక భాస్కర్‌నగర్‌లో పర్యటించింది. వారు మాట్లాడుతూ భాస్కర్‌నగర్‌లో మురుగు కాలువల నిర్మాణానికి అడ్డొస్తున్నాయని ఎప్పటినుండో ప్రజలు పెంచుకున్న భారీ చెట్లను ఎలా నరికి వేస్తారని కాంట్రాక్టర్ అనుచరులను, సచివాలయ సిబ్బందిని ప్రశ్నించారు. కాలుష్యం పెరిగి ప్రమాదకరమైన జబ్బులు రావడంతోపాటు వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మొక్కలు విరివిరిగా నాటి పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వం ఆదేశిస్తుంటే ఉన్న చెట్లను కూడా కాపాడుకోలేకపోతే ఎలా అని ప్రశ్నించారు. అవసరానికి మించి కాలువల విస్తీర్ణం తవ్వి చెట్లను తొలగించి, పైపులైన్‌లను పగలగొట్టి ప్రజలకు తాగునీటి సమస్యతో పాటు ప్రజాధనాన్ని వృధా అవుతుంది. నగరపాలక ఇంజనీర్లు వెంటనే స్పందించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ అధికారులు స్పందించి చెట్లను నరికే వారిపై చర్యలు తీసుకుని పచ్చదనాన్ని పర్యావరణాన్ని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కర్నూలు నగరంలోని స్థానిక ధర్నా చౌక్ సమీపంలో 104 ఉద్యోగులు నిరసన దీక్షలను చేపట్టారు. ఈ నిరసనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి.మోహన్ రెడ్డి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు మద్దతు తెలియజేశారు.104 జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దయ్య పాల్గొని మాట్లాడుతూ104 ఉద్యోగుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. తొలగించిన క్యాజువల్ లీవ్‌లను పునరుద్ధరించాలన్నారు. అన్ని ప్రభుత్వ సెలవులు 104 ఉద్యోగులకు వర్తింపజేయాలన్నారు. తొలగించిన బఫర్ సిబ్బందిని తిరిగి నియమించి, ఉద్యోగుల మీద పని ఒత్తిడి తగ్గించాలి. పూల్ విధానంపై పునరాలోచన చేయాలన్నారు. ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన డ్రైవర్లకు స్లాబ్ అమలు చర్యలు తీసుకోవాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.18,500 వేతనాలు సవరించాలని డిమాండ్ చేశారు. డిఆర్ఓ వెంకట్ నారాయణమ్మకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దయ్య, సీనియర్ ఉద్యోగులు ఇలియాజ్, జోజప్ప, రాజు, తిరుమలేష్, హాసన్ షరీఫ్, రంగన్న , ఇతర 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

104 ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన వైసిపి అధ్యక్షులు ఎస్‌వి.మోహన్‌రెడ్డి

సెలవు రోజుల్లో సైతం పన్నులు చెల్లించవచ్చు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సెలవు రోజుల్లో సైతం నగరపాలక సంస్థకు సంబంధించిన పన్నులను చెల్లించే సౌకర్యం కల్పించామని నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్.చిన్నరాముడు తెలిపారు. మంగళవారం ఆయన పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు. మేనేజర్ మాట్లాడుతూ.. వడ్డీ లేకుండా ఆస్తిపన్ను చెల్లించేందుకు ఇంకా కేవలం ఎనిమిది రోజులు మాత్రమే గడువు మిగిలి ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆస్తిపన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని సూచించారు. క్రిస్మస్, ఆదివారం వంటి సెలవు రోజుల్లో సైతం కౌంటర్లు, ఆన్‌లైన్ విధానం ద్వారా పన్నులు చెల్లించవచ్చని సూచించారు. గడువు ముగిసిన అనంతరం వడ్డీ విధించబడుతుందని, అందువల్ల ఆలస్యం చేయకుండా పన్నులు చెల్లించాలనికోరారు. నగర అభివృద్ధి కార్యక్రమాలకు పన్నులే ప్రధాన ఆధారమని, ప్రతి పౌరుడు బాధ్యతగా పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న ఈగల్‌సెల్ కానిస్టేబుల్ ఎలిషా

మైపర్ కాలేజీలో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లా మైపర్ కళాశాలలో ఈగల్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈగల్ సెల్ కానిస్టేబుల్ ఎలిషా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలతో పాటు సామాజికంగా ఎదురయ్యే సమస్యలను విద్యార్థులకు వివరించారు. ఎన్‌డిపిఎస్ చట్టం (Narcotic Drugs & Psychotropic Substances Act) గురించి స్పష్టమైన సమాచారం ఇచ్చారు. డ్రగ్స్ విక్రయం, వినియోగం, నిల్వ చేయడం తీవ్రమైన నేరమని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు 'సేనోటుడ్రగ్స్' అంటూ ప్రతిజ్ఞ చేసి చురుకుగా పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం ప్రశంసించింది. ఈ సందర్భంగా ఈగల్ సెల్ ప్రతినిధులు మాట్లాడుతూ 'డ్రగ్స్ వద్దు బ్రో-లైఫ్ చూసుకో బ్రో' అనే నినాదంతో యువత తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచి ఎన్నికల్లో పోటీ చేస్తా : భాస్కర్‌శెట్టి

ప్రజాశక్తి-వెల్దుర్తి

వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో సర్పంచిగా పోటీ చేస్తానని వ్యాపారవేత్త, టిడిపి నాయకుడు భాస్కర్‌శెట్టి తెలిపారు. మంగళవారం ఆయన వెల్దుర్తిలో విలేకరుల సమావేశం నిర్వహించి ఈ విషయాన్ని ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ, తాను ఆర్యవైశ్య సమాజానికి చెందినవాడినని, ఎన్నికల ముందు ఎవరికీ హామీలు కలిగించమన్నారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తనపై కొందరు దుర్భాషలాడుతూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వద్ద ఒక ఫ్యాక్టరీ, రెండు ఎకరాల పొలం మాత్రమే ఉన్నాయని, గత 30 ఏళ్లుగా ఎటువంటి అక్రమ సంపాదన చేయలేదన్నారు. తనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారని, కుమారుడు ఉద్యోగం చేస్తున్నాడని తెలిపారు. గ్రామ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల్లో నిలబడుతున్నానని, కొందరు వ్యక్తులు తాను పోటీ చేయకుండా అడ్డుకునేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. తమకు ఎవరి మీద ద్వేషభావాలు లేవని, తమ పొలాల్లో రహదారులు వేసినా మౌనంగానే ఉన్నామని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని, దౌర్జన్యాలు జరిగితే చట్టమే తన పని చేస్తుందని పేర్కొన్నారు. పొలాల తగాదాలు, ఆరోపణల విషయంలో అధికారులు పరిష్కారం చూపాలని, తాను ఎవరిపైనా అసత్య ఆరోపణలు చేయనని అన్నారు.

50 సార్లు రక్తదానం చేసిన కానిస్టేబుల్

- జిల్లా ఎస్‌పి అభినందన

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడం లాంటిదని కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న చిన్న సుంకన్న 50 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడంతో ఎస్‌పి విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో మంగళవారం అభినందించారు. శాలువ , పూల మాలతో సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ , సేవాభావంతో రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. 2011 బ్యాచ్‌కు చెందిన పోలీసు కానిస్టేబుల్ స్వస్థలం కర్నూలు బుధవారపేట . ఆయన కర్నూలు జిల్లాతో పాటు పక్క జిల్లాల నుండి ఎవరైనా అత్యవసర సమయంలో పోలీసులకు ,ప్రజలకు, గర్భవతులకు వివిధ సమస్యలతో హాస్పిటల్స్ చేరిన వారికి వెంటనే స్పందించి రక్తదానం చేయడమే కాక అనేక మందిని రక్తదాతలుగా ప్రోత్సహించారు. అడిషనల్ ఎస్‌పిలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, కర్నూలు డిఎస్‌పి బాబు ప్రసాద్ , కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు ఉన్నారు.

జాతీయ స్థాయి ఉషూ పోటీలకు జిల్లా క్రీడాకారులు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

ఈనెల 24 నుండి 30 వరకు చత్తీష్‌ఘడ్ రాష్ట్రంలోని 9వ ఫెడరేషన్ కప్ జాతీయ స్థాయి ఉషూ పోటీలకు జిల్లాకు చెందిన ఆరుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం మౌర్య ఇన్ లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు టిజి. వెంకటేష్ విద్యార్థులను అభినందించి మాట్లాడారు. మన కర్నూలు జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయి ఉషూ పోటీలలో పతకాలను సాధించాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా పాల్గొనాలని అన్నారు. జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ పోటీలు టిజివి, టిజిబి ఉషూ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ పోటీలలో ఎం.యశితరెడ్డి, హెచ్.గౌతమి. పి.రేవతి, ఎ.ఖైరున్, సి.చిన్మయి నికిత్, టి.సాయిదామిని, సి.నరేంద్ర పాల్గొంటున్నారని శ్రీనివాసులు తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, విభాగాలలో పోటీలు జరుగుతున్నాయని మాస్టర్లు ఎం.శ్రీనివాస్, కె.చిరంజీవి తెలిపారు. రాష్ట్రస్థాయి జట్టు కోచుగా టి.శ్రీనివాసులు పాల్గొంటున్నారని తెలిపారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కోడుమూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు రూ.2,57,471 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మంగళవారం పంపిణీ చేశారు. చెక్కులను తీసుకున్న లబ్ధిదారులు సిఎం నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి, డి.విష్ణువర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.లబ్ధిదారుల పేర్లు , సిఎం రిలీఫ్ ఫండ్ వివరాలు కె.నాగన్నకు, రూ.45,350, పి.సుబ్బయ్యకు, రూ.40,227, పింజరి మెహ్రూన్‌బీకి రూ.18,163, గొల్ల చిన్న హనుమంతుకి రూ.92,159, సయ్యద్ హుసేన్మియాకు రూ.61,572, చొప్పున సిఎంఆర్ఎఫ్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఎంపీ నాగరాజుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

'అదనపు తరగతి గదులు నిర్మించాలి'

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని వందవాగిలి జిల్లా పరిషత్ కన్నడ పాఠశాలలో నూతన భవన నిర్మాణానికి అదనపు తరగతి గదులను మంజూరు చేయాలని ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు హెచ్‌వై.శేషాద్రి, సర్పంచి కె.శేషన్న, ఎ.నాగప్ప కోరారు. మంగళవారం డిఇఓ సుధాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల తెలియజేసి త్వరలోనే పరిష్కరించడానికి కృషి చేస్తానని డిఇఓ హామీఇచ్చారు. అలాగే ఎంపీ బస్తిపాటి నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఆయన స్పందిస్తూ... అదనపు తరగతి గదులు మంజూరు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

'కోటావీధి రస్తా విస్తరణ పనులు చేపట్టండి'

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుంద బస్టాండ్ నుంచి వెళ్లే ఇరుకుగా ఉన్న కోటా వీధి రస్తా విస్తరణ పనులను వెంటనే చేపట్టాలని కాలనీవాసులు ప్రభుత్వ, ప్రభుత్వ అధికారులను కోరారు. మంగళవారం ఆయన మాట్లాడారు. ఇరుకుగా ఉన్న రోడ్డు మార్గంలో వాహనాలు అడ్డదిడ్డంగా నిలిపేయడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. ఈ విషయం గురించి గతంలో అధికారులకు తెలిపినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. రాకపోకలు స్తంభించిపోతున్నాయని తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఇరుకుగా ఉన్న కోటా వీధి రస్తా విస్తరణ పనులు చేపట్టాలని కోరారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ గ్రూప్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పి.ఇందు, సి.భాగ్యలక్ష్మి, టి.ఉషారాణి, ఎన్.సూరిలకు గుణంపల్లి పుల్లారెడ్డి చారిటీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.9,000 చొప్పున నగదు ప్రోత్సాహాలు అందజేసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ట్రస్ట్ నిర్వహకులు గుణంపల్లి రాఘవరెడ్డి, ఏకాంబరరెడ్డి, చైర్మన్ పి.సుబ్బారెడ్డి, జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాస రెడ్డి తదితరులు హాజరై విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధికి ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. వారి ఉదారతను కొనియాడారు.

గృహ నిర్మాణాలు పూర్తి కావాలి

గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి కావాలని జిల్లా పరిషత్ సిఇఓ నాసర్ రెడ్డి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో హౌసింగ్ కాలనీలో గృహ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఉపాధి డబ్బులు జమ కాలేదని, అక్కడున్న స్థానికులు విన్నవించుకున్నారు. వెంటనే స్పందిస్తూ ఉపాధి హామీ పెండింగ్ నిధులకు సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఉగాది నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఎంపిడిఓ రాగా అనసూయ, సిబ్బంది ఉన్నారు.

రైతులతో మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

వణికిస్తున్న చలి..!

- ఉదయం 8 గంటలైనా బయటకు రాలేని పరిస్థితి
- సాయంత్రం ఆరు దాటితే వణుకుతున్న ప్రజలు
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

ఉదయం 8 గంటలైనా వదలని పొగమంచు

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె నియోజకవర్గంలో చలి పంజా విసురుతోంది. తెల్ల వారేసరికి పొగ మంచు కమ్మేస్తుంది. నిన్న, మొన్నటి వరకు తొలి పొద్దునుంచే కనిపించే సూర్యుడు ఇప్పుడేమో ఉదయం 8:30 అయినా కనబడడం లేదు. రోజు రోజుకు శీతల పవనాలు ఎక్కువగా వస్తుండడంతో ప్రజలు గజగజలాడుతున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి చలిగాలు వీస్తున్నాయి. చలికి తట్టుకోలేక వద్ధులు, చిన్నారులు వణికిపోతున్నారు. పొగ మంచు వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. కొందరు వాహనాలను రోడ్డు పక్కన గా నిలిపేస్తుండగా మరికొందరు లైట్లు వేసుకొని పొగ మంచును దాటేస్తున్నారు. మరోవైపు చలి కారణంగా వ్యాధులు విజృంభిస్తున్నాయి. పిల్లలు, వద్దులు ఇళ్లలోనే వెచ్చగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. రోజు రోజుకు చలి పెరుగుతునడంతో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. ప్రజలు చలి తీవ్రతకు గజగజ ఉనికి పోతున్నారు .ఉదయం 8 గంటలు దాటిన ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. సాయంత్రం 6 గంటలు దాటితే చాలు గ్రామాల్లోని ప్రజలకు బయటకు రావాలంటే చలికి వనికిపోతున్నారు. రాత్రి వేళల్లో 15 డిగ్రీలు ఉన్న ఉష్ణోగ్రతలు 12, 14 డిగ్రీలకు కూడా పడిపోతున్నడంతో ప్రజలు బయటికి రావాలంటే వణికి పోతున్నారు. సాయంత్రం 6:00 దాటితే చాలు దట్టంగా పొగ మంచు కమ్ముకోవడంతో వాహనదారులు నడపడానికి ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంటోంది. వాతావరణంలోని మార్పులతో గత వారం రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతున్నాయి. మంగళవారం ఉదయం 8 గంటల వరకు పొగమంచు దట్టంగా కమ్ముకుంది. చలిని తట్టుకోలేక ప్రజలు చలిమంటలను కాపుకుంటున్నారు.

వాతావరణంలో తేమ శాతం పెరగడంతో రోగాలు పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు జలుబు, విష జ్వరాలతో అల్లాడుతున్నారు. చలికాలంలో ఆరోగ్యం పట్ల ప్రధానంగా వృద్ధులు, చిన్నపిల్లలు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రత పెరగడంతో ఉన్ని దుస్తులు వాడాలని సూచిస్తున్నారు. గత సంవత్సరం రాత్రివేళలో నమోదైన ఉష్ణోగ్రత 24 డిగ్రీలు, ప్రస్తుతం రాత్రివేళలో కనీసం 15 డిగ్రీలు నమోదు అవుతుంది. మరిన్ని రోజుల్లో ఉష్ణోగ్రతలు తగ్గె అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

జాగ్రత్తలు : చలిగాలు తీవ్రంగా వీచేటప్పుడు సూక్ష్మజీవులు గాలిలో అధికంగా ఉంటాయి. గాలి ద్వారా అవి శరీరంలోనికి ప్రవేశించి అంటు వ్యాధుల ప్రభలే ప్రమాదం ఉంది. చలికాలంలో ప్రయాణించే వారు వాకింగ్ చేసేవారు ముక్కు చెవి నోటిలోకి గాలి వెళ్లకుండా మంకీ క్యాప్ లో తలపాకలు ధరించాలి. మధుమేహం, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడేవారు ఎట్టి పరిస్థితుల్లో చలిగాలులో బయటకు వెళ్ళరాదు. శరీరాన్ని మొత్తం పూర్తిగా కప్పుకొని దుస్తులు ధరించడంతోపాటు తేలికగా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసుకోవడం మంచిది. జలుబు, దగ్గు లాంటి వ్యాధులు తగ్గాలంటే వెంటనే డాక్టర్లను సంప్రదించడం ఉత్తమం. గోరువెచ్చని నీటిని అధికంగా తాగితే కాస్త ఉపశమనం లభిస్తుంది. చిన్న పిల్లలు, వయోవద్ధులు బయట తిరిగేటప్పుడు జాగ్రత్త వహిస్తే మంచిది.

అప్రమత్తత అవసరం

- డాక్టర్ శైలజ, ప్రభుత్వ ఏరియా వైద్యశాల వైద్యురాలు

చలి ఎక్కువగా ఉండేటప్పుడు బీపీ, షుగర్ లాంటివి హెచ్చుతగ్గులు సంభవించే అవకాశం ఉంటుంది. రోగులు వాకింగ్, జాగింగ్ వెళ్ళకుండా ఉంటే మంచిది. ఇప్పుడు చలి అధికంగా ఉన్నప్పుడు వెచ్చదనం గా ఉండే దుస్తులు ధరించాలన్నారు. జలుబు దగ్గు, శ్వాస కోసం వ్యాధులు ఉన్నవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు చీకటి పడితే బయట తిరగడం మానుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని తెలిపారు. చలికాలం డి విటమిన్ తక్కువగా ఉంటుందని, డి విటమిన్ లభించే పదార్థాలు ట్యాబ్లెట్లను వాడాలన్నారు. గోరువెచ్చని నీటిని అధికంగా తీసుకోవాలని, వేడి పదార్థాలను మాత్రమే తీసుకోవాలన్నారు. రోగ నిరోధక శక్తిని పెంచుకునేందుకు పౌష్టికాహారాన్ని వాడాలని తెలిపారు. ఇప్పుడు ఇస్తున్న విపరీతమైన చలిగాలులకు రక్తం గడ్డ కట్టడం ద్వారా గుండెపోటు, పక్షవాతం, బ్రెయిన్ స్ట్రోక్ లాంటివి వచ్చే ప్రమాదం ఉంటుందని తెలిపారు. వైద్యుల సలహా మేరకు రోగులు, చిన్న పిల్లలు వృద్ధులు బయట తిరగాలని తెలిపారు.

రైతులను, కూలీలను మోసం ప్రభుత్వాలు

- కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో విఫలం - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు చేయుటలో, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ రాజశేఖర్, టి.రామచంద్రుడు, రైతు సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు తోట మద్దులు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రతినిధి బృందం మంగళవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం లో పర్యటించి వరి ధాన్యం ఆరబోసిన కల్లాల్లో మహిళా రైతులతో, ఉపాధి కూలీలతో వారి సమస్యలు ప్రభుత్వ విధానాల గురించి విచారించారు. అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో మొక్కజొన్న వరి పంటలు సాగుచేసిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అనేకసార్లు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధుల వద్ద విన్నవించుకున్న ఏ ఒక్క పంట కూడా కనీసం కేజీ అయినా కొనుగోలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మాత్రం మాటల్లో గొప్పగా ప్రచారాలు చేసుకుంటు న్నాయన్నారు. మొక్కజొన్న, వరితో పాటు ఉల్లి, పప్పు సెనగ, మినుములు, పత్తి , పొగాకు, మిరపపంటలు వేసిన రైతులు కనీస పెట్టుబడి కాకుండా మధ్య దళారుల చేతుల్లో నిట్ట నిలువునా దోపిడీకి గురి అవుతున్నా మార్క్ఫెడ్, ఎఫ్‌సిఐ, సీసీఐ, నాఫెడ్ వంటి సంస్థలు నంద్యాల జిల్లాలో రంగంలోకి దిగి రైతుల నుండి కొనుగోలు చేయడం లేదని, అక్కడక్కడ ఏర్పాటు చేసిన సిసిఐ సంస్థలన్నీ మధ్య దళారుల చేతుల్లో బందీలుగా మారాయన్నారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకొని రావలసిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి దాసోహం అయిపోయి చివరకు కేంద్రం నుండి రావాల్సిన ఎరువులను కూడా రాబట్టలేక పోతున్నదని ఫలితంగా జిల్లాల్లో యూరియా కొరతతో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ నారనీ ఆరోపించారు. ప్రభుత్వాల అసమర్ధ విధానాల వల్ల వ్యవసాయంలో తీవ్రంగా నష్టాల పాలైన పేద రైతులు ,కౌలు రైతులు కనీసం కూలిపనైన చేసుకొని బతుకుదామని అనుకుంటే అందరికీ ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కూడా కార్పొరేట్లకు వారి యంత్రాలకు పని కల్పించే ఉద్దేశంతో కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో తనకున్న బలాన్ని ఉపయోగించుకొని మహాత్మా గాంధీజీ పేరున ఉన్న చట్టాన్ని పేరు మార్పు చేసి జి రామ్ జి బిల్లు ప్రవేశపెట్టి దేశంలోని కూలీల అందరిని మోసం చేస్తున్నదన్నారు. రైతులు, కూలీలందరూ రాజకీయాలకతీతంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మోసాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు కోరారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సురేష్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

జిల్లాను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయాలి

- పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్ గా అభివద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో వివిధ పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారిస్తోందన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా 24 పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని వాటిని అభివద్ధి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. జిల్లాలో చాలెంజ్ బేస్ డేస్టినేషన్ కింద అహోబిలంలో రూ.25 కోట్లతో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక ప్రాంతాలు, వాటి యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సెలవు దినాలలో విద్యార్థులు పర్యాటక ప్రాంతాలను సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈఓ కు సూచించారు. పర్యాటక ప్రాంతాలను సందర్శించడం వల్ల ఆనందంతో పాటు విజ్ఞానాన్ని కూడా పొందవచ్చునన్నారు. అహోబిలం, శ్రీశైలం, మహానంది, బెలూన్ కేవ్స్ లలో జరుగుతున్న అభివద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అక్కడ నీటి వసతికి ఇబ్బంది లేకుండా చూడాలని, అలాగే సిసి కెమెరాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పర్యాటక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచి యాత్రికులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివద్ధికి తీసుకుంటున్న చర్యలు, గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటికి తీసుకున్న చర్యలు, ఇంకను చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జెసి కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా టూరిజం అధికారి, డిఇఒ జనార్దన్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి గణియా

మార్పుతోనే చెంచుల అభివృద్ధి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

చెంచు కుటుంబాలకు ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తున్న కలెక్టర్

చెంచుల అభివృద్ధి వారి మార్పుపై ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు. కలెక్టర్ దత్తత తీసుకున్న నెమల్ల కుంటగూడెంలో మంగళవారం ఆమె పర్యటించారు. గ్రామంలో పునరుద్ధరణ పనులు పూర్తిచేసుకున్న పెద్దమ్మతల్లి దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ చెంచులు దుర్వేసనాలు మానుకుని విద్యను అభ్యసించడం, నూతన ఆదా ఆదాయ మార్గాలను అన్వేషించి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి అత్యంత త్వరగా ఆదాయం లభించే విధంగా అగర్బత్తిలా తయారీ వెదురుతో ఇంట్లో పరికరాలను తయారు చేయడం పేపర్ ప్లేట్లు తయారీ పై శిక్షణ ఇవ్వడం లాంటి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా బాధాకరమైన విషయం జీవన విధానము చెంచు కుటుంబాల్లో 60 సంవత్సరాలు మించిన మహిళలు గాని పురుషులు గాని తక్కువగా ఉండడం బాధాకరమైన విషయం అని వారి జీవిత కాలం పెరిగేలా కృషి చేయాలని తెలిపారు. సంతజూటూరు నుండి జి సి పాలెం వరకు రూ 1. 56 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. 44 కుటుంబాలకు ఉచిత గ్యాస్ అందించడం జరిగిందని వ్యవసాయం చేసుకునే చెంచు కుటుంబాలకు తగిన ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. 14 మండలాల్లో 48 చెంచుగుడాలో ఉన్నాయని జనాభా మాత్రం చాలా తక్కువగా ఉందని 9000 మాత్రమే జనాభా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చెడు అలవాట్ల అలవాట్ల కారణంగా చిన్న వయసులోనే మరణిస్తున్నారని అలాంటి మరణాలను తగ్గేలా కృషి చేయాలని కోరారు. జీసీ పాలెం గ్రామ ఉపసర్పంచి మాజీ సైనికుడు కంచర్ల చిన్న రంగారెడ్డి మాట్లాడుతూ సైన్యంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన తర్వాత మా గ్రామానికి చెందిన పెద్దలు పెద్ద లింగారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహంతో రాజకీయ రంగంలోకి ప్రవేశించి గిరిజనులకు 12 సంవత్సరాల నుండి సేవ చేస్తున్నామని ఎలాంటి సమస్యలు వచ్చినా వారికి అండగా ఉండి పనిచేస్తున్నామని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను చెంచు గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, డిఈ అయాజ్, పిఆర్ ఎఈ వెంకట్ రాముడు, డిఎస్ఓ రవికుమార్, తహశీల్దార్ పద్మావతి, ఎంపీడీవో గాయత్రి, నాయకులు మోహన్ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు చంద్రపాల్, విశ్రాంత ఉపాధ్యాయుడు సామెల్ పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు చేస్తున్న కలెక్టర్

బాల్య వివాహాల చట్టాలపై అవగాహన పెంచాలి

- జిల్లా బాలల సంరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిని

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న స్వప్న ప్రియదర్శిని

ప్రజాశక్తి - ఆత్మకూరు

బాల్య వివాహాల నిరోధిక చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని చైల్డ్ ఆక్ట్, బాల్యవివాహ ముక్త్ భారత్ 100 రోజుల ప్రోగ్రాం జిల్లా బాలల సంరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిని అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో విఆర్ఒలు, పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ అడ్మిన్ సెక్రటరీలు, పాఠశాల టీచర్స్, ఎఎన్ఎంలు, జిఎంఎంఎస్‌లు, అంగన్వాడీ టీచర్స్‌కు మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. బాల్యవివాహాలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. బాల్యవివాహాలతో కలిగే నష్టాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. బాలల హక్కులు, బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరించారు. గ్రామాల్లో పట్టణాల్లో చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీలు, బాల్యవివాహ నిరోధక కమిటీల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిడిపిఒ కోటేశ్వరి, ఎంపిడిఒ నాగేంద్రబాబు, డిప్యూటీ ఎంపిడిఒ, మండల అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు సూర్యకుమారి, కోమలి పాల్గొన్నారు. అనంతరం బాల్య వివాహాల చట్ట విరుద్ధం పోస్టర్లు ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు.

అనుకోని ఆపదలో.. కుటుంబానికి ఆసరా బీమా

కార్పెంటర్లకు ప్రమాద జీవిత బీమా ప్రీమియం చెల్లించిన హరికృష్ణ ఆచారి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలోని సత్రం వీధిలో ఉండే హరికృష్ణ టింబర్ డిపోలో డిపో ప్రొప్రైటర్ హరికృష్ణ ఆచారి ఆధ్వర్యంలో పట్టణంలోని కార్పెంటర్లకు రూ.5లక్షలకు ప్రమాద బీమా క్యాంపు నిర్వహించారు. క్యాంపును ఆళ్లగడ్డ పోస్టల్ ఇన్స్పెక్టర్ రామనాథ్ మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. హరికృష్ణ సేవా భావంతో పట్టణంలోని కార్పెంటర్లు అందరికీ ప్రమాద జీవిత బీమా సంవత్సర ప్రీమియం చెల్లించి ధాతృత్వం చాటుకున్నారన్నారు. వర్కర్లకు ప్రమాద జీవిత బీమా చేసినట్లయితే ప్రతి వర్కర్‌కు బీమా కల్పించవచ్చున్నారు. పేదవాడికి అనుకొని ఆపద(ప్రమాదం) వచ్చినప్పుడు ఈ బీమా కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. హరికృష్ణ మాట్లాడుతూ తాలూకాలోని కార్పెంటర్లు అందరికీ ఈ నెల 31వ తేదీలోగా ప్రమాద జీవిత బీమా కల్పించి జనవరి 1న వారికి బాండ్లు అందజేయాలనే సంకల్పంతో పని చేస్తున్నామన్నారు. ఇందు కోసం ప్రతి కార్పెంటర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించి 80 మందిని తీసుకొని రావడం జరిగిందన్నారు. హరికృష్ణ సేవలను పోస్టుమాస్టర్ లక్ష్మీ గురువయ్య, భాస్కర రావు ప్రశంసించారు. కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు మహినూర్, దివ్యశ్రీ, బాలన్న, ముని శ్రావణి, విజయ పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- కార్మికులకు కరపత్రాలు పంచుతూ సిఐటియు నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - బనగానపల్లె

కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న సిఐటియు నాయకులు

విశాఖ నగరంలో ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు నిర్వహించే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. యేసురత్నం, ఎ. నాగరాజు, జిల్లా నాయకులు ఎం. సుధాకర్, జెవి సుబ్బయ్యలు అన్నారు. మండలంలోని యనకండ్ల శ్రీ జయజ్యోతి సిమెంట్ ఫ్యాక్టరీలో కార్మికులకు సిఐటియు జాతీయ మహాసభల కరపత్రాలను వారు మంగళవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా వ్యవహరిస్తు కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు కుట్ర చేయడం దుర్మార్గమన్నారు. ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం కార్మికుల హక్కులు, సంక్షేమంతోపాటు ప్రభుత్వ రంగ సంస్థలు దేశీయ పరిశ్రమల రక్షణ కోసం సిఐటియు ఐక్య పోరాటాలు చేస్తుందన్నారు. దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులన్నింటిని అమ్మివేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ముక్కలు చేసి అమ్మాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు సొంత ఘనులు ఇవ్వకుండా, ప్రైవేటు మిట్టల్ కంపెనీకి గనులు అడిగిన వెంటనే మంజూరు చేశారని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటు చేతుల్లో పెట్టేందుకు పావులు కదుపుతున్నదని తెలిపారు. ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా విభజన హామీలు అమలు చేయకపోయినా కడప ఉక్కు పరిశ్రమ స్థాపనకు ప్రాధాన్యత ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించకపోగా వంత పాడడం శోచనీయమన్నారు. రోజుకి 8 గంటల పని విధానాన్ని మార్చి 10 గంటలకు పెంచిందని, మహిళలతో రాత్రిపూట షిఫ్టు లలో పని చేయించుకునేందుకు అనుమతిస్తూ చట్టం చేయడం సమంజసం కాదన్నారు. బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక వర్గం ఐక్యమై మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

పివి, చరణ్ సింగ్‌ల సేవలు చిరస్మరణీయం

- నంది రైతు సమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

మాజీ ప్రధాన మంత్రులు పివి నరసింహారావు, చరణ్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని నంది రైతు సమాఖ్య ముఖ్య సలహాదారులు డాక్టర్ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. రైతు సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎంవి కృష్ణారెడ్డి అధ్యక్షతన మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు వర్ధంతి, రైతు ఉద్యమ నేత చరణ్ సింగ్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని చరణ్ సింగ్, పీవీ నరసింహారావుల చిత్రపటాలకు సమాఖ్య సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలతో భారతదేశానికి మంచి ప్రయోజనాలు అందించిన ప్రధానిగా నరసింహారావు చరిత్రలో నిలిచిపోయారన్నారు. పార్లమెంట్ సభ్యులుగా నంద్యాలకు ప్రాతినిథ్యం వహించడంతో నంద్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. అలాగే రైతు ఉద్యమ నేతగా గుర్తింపబడిన చరణ్ సింగ్ రైతు ప్రయోజనాల కోసం నిరంతరం పోరాడారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైతు నాయకులు ఎన్జీరంగా చరణ్ సింగ్‌తో కలిసి ఉద్యమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. వారి కృషితో పొగాకు లైసెన్స్, జమీందారీ విధానం రద్దు చేసినట్లు తెలిపారు. నేటి నాయకులు వారి స్ఫూర్తితో దేశ ప్రయోజనాల కోసం కృషి చేయాలని కోరారు. రైతు దినోత్సవం సందర్భంగా ప్రకృతి వ్యవసాయంతో ముందుకు సాగుతూ ఆదర్శంగా నిలిచిన జిల్లెల్లకు చెందిన రైతు బాల మద్దిలేటిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సమాఖ్య కోఆర్డినేటర్ ఓబుళపతి, మధుసూదన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, జయరాం రెడ్డి, దంత వైద్యులు డాక్టర్ కిషోర్ కుమార్, మాధవస్వామి, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధానుల చిత్ర పటాలకు నివాళులర్పిస్తున్న రైతు సమాఖ్య

అహోబిలం సిహెచ్‌సి పరిధిలో..

పల్స్ పోలియో నూరు శాతం పూర్తి

- 2793 చిన్నారులకు పోలియో చుక్కలు

మాట్లాడుతున్న వైద్యాధికారి స్వాతి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నూరు శాతం పల్స్ పోలియో పూర్తి అయ్యిందని అహోబిలం పిహెచ్‌సి వైద్యాధికారిని స్వాతి తెలిపారు. మంగళవారం ఆమె ఓబులంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సంచార చికిత్స కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ స్వాతి మాట్లాడుతూ వైద్యాధికారి లిఖిత్ రెడ్డితో కలిసి అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియోను విజయవంతం చేసినట్లు తెలిపారు. అహోబిలం పిహెచ్‌సి పరిధిలోని మొత్తం 2793 మంది 0-5 చిన్నారులకు పోలియో చుక్కలు వేశామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 0-5 సంల చిన్నారులు 2746 లక్ష్యం కాగా, 2793 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి లక్ష్యాన్ని అధిగమించామన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం ఇంటింటి సర్వే పర్యవేక్షణలో భాగంగా తనతోపాటు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ, ఓబుళంపల్లె గ్రామం ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది సర్వే చేసిన ఇళ్లను సందర్శించి పోలియో చుక్కలు వేసిన చిన్నారుల వివరాలు పరిశీలించినట్లు తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని తెలిపారు.

ఎరువులను అధిక ధరలు విక్రయిస్తే చర్యలు : ఎఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న ఎఒ మురళీధర్

మండల పరిధిలోని ఫర్టిలైజర్ షాపుల్లో క్రిమి సంహాకర మందులు, రసాయనిక ఎరువులను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎఒ మురళీధర్ హెచ్చరించారు. పగిడ్యాల ఎరువుల దుకాణాన్ని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీలక్ష్మి మద్దిలేటి స్వామి ఎరువుల ఫర్టిలైజర్స్‌లో నిల్వలు తేడా ఉండడంతో డి-టెన్షన్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. రూ 12,81,324 నోటీసు విలువలను జారీ చేసినట్లు తెలిపారు. మండల పరిధిలోని ఎరువుల దుకాణాలు, ఎరువుల డీలర్లు స్టాకును సక్రమంగా మెయింటినెక్ట్ చేయాలన్నారు. స్టాక్ బుక్‌లో డిబిటి మిషన్‌లో తేడా ఉన్నచో బిల్ బుక్కులు గాని స్టాక్ బుక్కులు గాని సక్రమంగా మెయింటినెక్ట్ చేయకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఫర్టిలైజర్ షాపులకు హెచ్చరించారు. బిల్ బుక్కులు స్టాక్ బుక్కులను సక్రమంగా నిర్వర్తించాలని ఫర్టిలైజర్ షాపు యజమానులకు సూచించారు.

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము : నెల్లూరు

ఆర్.సి.జి.2/324/2025 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తేది: 23.12.2025

ఫారం నెం.VII

(విభాగం 19(1) మరియు నియమము 25 (1) మేరకు)

(భూసేకరణలో న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పున: స్థాపన చట్టం 2013 (నెం.30/2013)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలము కరేడు గ్రామములో ఉన్న భూముల విస్తీర్ణము ఎ.260.39 సెంట్లు భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, మంగళగిరి వారు ఉలవపాడు మండలము కరేడు గ్రామము నందు పారిశ్రామిక కూడలి / పరిశ్రలు స్థాపించుట కొరకు భూములు అవసరమైన ఉన్నవని, శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వారు భావించివున్నారు. భూములు ప్రజా ప్రయోజనార్థం సేకరించుటలో ఆసక్తిగల వ్యక్తుల ఆక్షేపణలు మరియు వాటిని చట్టం 13 విభాగం 15 ప్రకారం విచారించిన పిమ్మట ఈ క్రింది షెడ్యూల్ లోని భూములు సేకరించుటకు జిల్లా కలెక్టర్ వారు తృప్తించెందివున్నారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, మంగళగిరి వారు భూసేకరణకు కావలసిన మొత్తమును డిపాజిట్ చేసివున్నందున, న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పున: స్థాపన చట్టం 2013 లోని విభాగము 19 (1) మేరకు ఈ క్రింది డిక్లరేషను చేయుచున్నారు.

డిక్లరేషను

ఈ క్రింది షెడ్యూలు నందు కనబరచిన విస్తీర్ణం ఎ.260.39 సెంట్లు గల భూములను, అంతియే గాని, కొంచెం తక్కువ ఎక్కువ గాని, ప్రజాహిత కార్యాలకు అంటే అనగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కాన్ఫస్టక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, మంగళగిరి వారు ఉలవపాడు మండలము కరేడు గ్రామము నందు పారిశ్రామిక కూడలి / పరిశ్రమలు స్థాపించుట నిమిత్తము అవసరమైనట్లు న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పున: స్తాపన చట్టం 2013 లోని విభాగము 19(1) మేరకు శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు ప్రకటించుచున్నారు.

షెడ్యూల్

జిల్లా: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా **మండలము : ఉలవపాడు** **గ్రామము : కరేడు**

క్రమ సంఖ్య	సర్వే నెం	పూర్తి విస్తీర్ణం	భూమిరకం	సేకరించిన విస్తీర్ణం ఎకరాలు	సంబందితఆసామిపేరు మరియు పట్టాదారుని చిరునామా పట్టాదారు/అనుభావదారు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు,కట్టడములు, మరియు ఇతరముల వివరాలు
1	799/1	2.320	పట్టా	0.200	సవరంకొటయ్య (వెంకటసుబ్బయ్య)	746 & 798	821	797	800, 803	
2			పట్టా	0.720	చేజర్లమోహనరెడ్డి (చంద్రశేఖరరెడ్డి)	746 & 798	821	797	800, 803	
3			పట్టా	0.770	సుంకరసుబ్బారెడ్డి (అంజిరెడ్డి)	746 & 798	821	797	800, 803	
4			పట్టా	0.190	సవరంశ్రీనివాసులు (కొండయ్య)	746 & 798	821	797	800, 803	
5			పట్టా	0.440	ఇతరులు (ఇతరులు)	746 & 798	821	797	800, 803	
6	800/1	2.710	ఇనంపట్టా	0.240	జెట్టి.సుబ్బమ్మ (గోపాల్ రెడ్డి)	746 & 798	802, 803	799	1001	
7			ఇనంపట్టా	0.380	ఉప్పిరెట్లవరమ్మ (వీర రాఘవులు)	746 & 798	802, 803	799	1001	
8			ఇనంపట్టా	0.520	ఉప్పిరెట్లరాఘమ్మ (కొండయ్య)	746 & 798	802, 803	799	1001	
9			ఇనంపట్టా	0.450	రాచపూడినారాయణమ్మ (వెంకయ్య)	746 & 798	802, 803	799	1001	
10			ఇనంపట్టా	1.120	ఇతరులు (ఇతరులు)	746 & 798	802, 803	799	1001	
11	801	0.470	ఇనంపట్టా	0.020	కరేటిపుల్లయ్య (నాగయ్య)	800	802	_	1001	
12			ఇనంపట్టా	0.120	బత్తులసుందరరామ్ రెడ్డి (సుబ్బారెడ్డి)	800	802	_	1001	
13	802	3.500	ఇనంపట్టా	0.170	సవరంపెద్ద సుబ్బులు (వెంకటసుబ్బయ్య)	801, 800	807	806	1001	
14			ఇనంపట్టా	0.500	నల్లపరెడ్డిశంకరమ్మ (Err)	801, 800	807	806	1001	
15			ఇనంపట్టా	0.400	సవరంచిన అలిపేలమ్మ (చిన వెంకటరావు)	801, 800	807	806	1001	
16			ఇనంపట్టా	0.550	లింగారెడ్డివెంకట రమణమ్మ (చంద్రశేఖర్ రెడ్డి)	801, 800	807	806	1001	
17			ఇనంపట్టా	1.000	బత్తులసుందరరామ్ రెడ్డి (సుబ్బారెడ్డి)	801, 800	807	806	1001	
18	803	3.210	ఇనంపట్టా	0.270	వేమూరికాంతయ్య (రామకృష్ణయ్య)	682	804	799, 819	_	
19			ఇనంపట్టా	0.140	కొత్తూరిసుబ్బా రావు (జగ్గయ్య)	682	804	799, 819	_	
20			ఇనంపట్టా	0.130	కొత్తూరువెంకటేశ్వర్లు (జగ్గయ్య)	682	804	799, 819	_	
21			ఇనంపట్టా	0.270	పోటుకోటయ్య (పెద కోటయ్య)	682	804	799, 819	_	
22			ఇనంపట్టా	2.130	దేవరపల్లిరామలింగారెడ్డి (శ్రీ)	682	804	799, 819	_	
23			ఇనంపట్టా	0.270	మద్దూరివెంకటసుబ్బరామయ్య (వెంకటేశ్వర్లు)	682	804	799, 819	_	
24	804	0.840	పట్టా	0.420	బొడ్డుశశిధర్ రెడ్డి (సుధాకర్ రెడ్డి)	803	818	819	805	
25			పట్టా	0.420	నల్లపరెడ్డిపర్వత వర్ధనమ్మ (శివరామిరెడ్డి)	803	818	819	805	
26	806	0.720	పట్టా	0.720	కేతిరెడ్డివెంకటశేషమ్మ (రెడ్డి)	_	817	_	807	
27	807	2.860	ఇనంపట్టా	0.440	సవరంచిన అలిపేలమ్మ (చిన వెంకటరావు)	802	808, 817	806, 818	1001	
28			ఇనంపట్టా	0.070	పాలపర్తియజ్ఞనారాయన (బుచ్చరాజు)	802	808, 817	806, 818	1001	
29			ఇనంపట్టా	0.380	ఉప్పాలనాగమ్మ (సుబ్బయ్య)	802	808, 817	806, 818	1001	
30			ఇనంపట్టా	0.710	పొనకారమణారెడ్డి (వెంకారెడ్డి)	802	808, 817	806, 818	1001	
31	808	1.680	ఇనంపట్టా	0.210	దగ్గుమాటికొండయ్య (బొందయ్య)	807	809	817	1001	
32			ఇనంపట్టా	0.570	మావులురిరమణయ్య (చిన వెంకయ్య)	807	809	817	1001	
33			ఇనంపట్టా	0.560	వలేటిశేషమ్మ (వీరయ్య)	807	809	817	1001	
34	809	5.120	పట్టా	0.520	నూతలపాటిరాగమ్మ (నరశింహం)	808	813	817	810	
35			పట్టా	0.520	నూతలపాటినరశింహం (కొండయ్య)	808	813	817	810	
36			పట్టా	0.530	ఇతరులు (ఇతరులు)	808	813	817	810	
37			పట్టా	0.505	ధగ్గుమటిశ్రీకాంత్ (వెంకరెడ్డి)	808	813	817	810	
38			పట్టా	0.505	ధగ్గుమటిఅనిల్ కుమార్ (వెంకరెడ్డి)	808	813	817	810	
39	810	3.020	పట్టా	0.300	దాచూరిశంకరరెడ్డి (వెంకట సుబ్బారెడ్డి)	809	811	812, 813	1001	
40			పట్టా	0.270	చల్లావెంకట సుబ్బారెడ్డి (కోటి రెడ్డి)	809	811	812, 813	1001	
41	811	1.040	ఇనంపట్టా	0.090	బిట్రగుంటనరసింహం (చిన్నయ్య)	810	_	812	1001	
42			ఇనంపట్టా	0.860	దాచూరిశంకరరెడ్డి (వెంకట సుబ్బారెడ్డి)	810	_	812	1001	
43			ఇనంపట్టా	0.090	బిట్రగుంటవెంకట సుబ్బయ్య (చిన్నయ్య)	810	_	812	1001	
44	813	3.620	ఇనంపట్టా	0.710	చుండూరిశ్రీనివాస చారి (సుబ్రహ్మణ్యం)	817, 814	812	_	809, 810	
45			ఇనంపట్టా	0.910	సవరంచిన వెంకటరావు (పెద్ద సుబ్బులు)	817, 814	812	_	809, 810	
46			ఇనంపట్టా	0.800	సవరంవంశీకృష్ణ (చిన వెంకట్రావు)	817, 814	812	_	809, 810	
47	815	2.330	పట్టా	1.170	సామంతులవిమలమ్మ (రమణారెడ్డి)	819	814	822	816	
48			పట్టా	1.160	సవరంకోటమ్మ (రామయ్య)	819	814	822	816	
49	816	2.890	పట్టా	0.020	ఇతరులు (ఇతరులు)	818	814	815	817	
50			పట్టా	2.870	బద్వేలిశ్రీ దీప (విష్ణు సాగర్ రెడ్డి)	818	814	815	817	
51	818-1	3.590	పట్టా	3.590	కేతిరెడ్డివెంకటశేషమ్మ (రెడ్డి)	804	806, 817	816, 819	807,805	
52	818-2	0.890	పట్టా	0.890	కేతిరెడ్డివెంకటశేషమ్మ (రెడ్డి)	804	806, 817	816, 819	807,805	
53	820	1.480	పట్టా	0.740	ఎందేటిరమేష్ బాబు (పోలయ్య)	821	819	822	_	
54			పట్టా	0.740	పోటుపెద కోటయ్య (సింగయ్య)	821	819	822	_	
55	821	3.590	పట్టా	1.500	ఆళ్ళవెంకట రమణారెడ్డి (చెంచిరెడ్డి)	822	819	820	799	
56			పట్టా	0.680	బత్తులశోభారాణి (రాఘువ రెడ్డి)	822	819	820	799	
57			పట్టా	0.670	నల్లపరెడ్డిపర్వత వర్ధనమ్మ (శివరామిరెడ్డి)	822	819	820	799	
58			పట్టా	0.740	బద్వేలిశ్రీ దీప (విష్ణు సాగర్ రెడ్డి)	822	819	820	799	
59	825	1.570	ఇనంపట్టా	0.530	రామాలశేషమ్మ (కోటిరెడ్డి)	824	828	826	822	
60			ఇనంపట్టా	0.260	బడితలమల్లిఖార్జునరావు (వెంకయ్య)	824	828	826	822	
61			ఇనంపట్టా	0.780	జెట్టి.రామకోటారెడ్డి (పెద్దలచ్చారెడ్డి)	824	828	826	822	
62	827	1.260	ఇనంపట్టా	1.260	బొడ్డుశ్రీనివాసులరెడ్డి (గోపాల్ రెడ్డి)	_	829	826	828	
63					ఇతరులు (ఇతరులు)	_	829	826	828	
64					సామంతులసీతమ్మ (రామిరెడ్డి)	_	829	826	828	
65	829	3.360	ఇనంపట్టా	0.690	బాగాలలక్ష్మి కాంతమ్మ (నాగభూషణం)	828	830	826	812	
66			ఇనంపట్టా	0.410	లింగారెడ్డి.ఆదినారాయణరెడ్డి (సుబ్బరామిరెడ్డి)	828	830	826	812	
67	833	5.220	పట్టా	1.300	మంచిరాజుదుర్గా రాంబాబు (చంద్రశేఖర్ రావు)	838	832	834	831	
68			పట్టా	1.310	మంచిరాజువెంకట దుర్గా మధుసూదనరావు (చంద్రశేఖర్ రావు)	838	832	834	831	
69			పట్టా	2.610	మంచిరాజుకృష్ణమెహనరావు (ఆదినారాయణ)	838	832	834	831	
70	836	3.170	పట్టా	1.590	కుంకాలమునిశేషమ్మ (నరసింహారెడ్డి)	837	835	846	834	
71			పట్టా	0.800	కుంకాళరామకృష్ణారెడ్డి (నరసింహారెడ్డి)	837	835	846	834	Savaka
72			పట్టా	0.780	కుంకాలమాల కొండారెడ్డి (ఆది శేషా రెడ్డి)	837	835	846	834	
73	837	4.310	పట్టా	1.440	బత్తులరమణా రెడ్డి (కృష్ణా రెడ్డి)	839	836	840	834	
74	838	1.400	ఇనంపట్టా	0.460	ఆల్పూరివెంకట రమణారెడ్డి (చిన్న వెంకట సుబ్బారెడ్డి)	_	833	839	831	
75			ఇనంపట్టా	0.240	గుద్లుంవెంకయ్య (సదా శివయ్య)	_	833	839	831	
76			ఇనంపట్టా	0.240	గుద్లూరిహనుమంతరావు (గుద్లూరి)	_	833	839	831	
77			ఇనంపట్టా	0.110	దైతఫణిరాజ్కుమార్ (సుబ్బరామయ్య)	_	833	839	831	
78	839	2.190	ఇనంపట్టా	1.090	ఆల్పూరివెంకట రమణారెడ్డి (చిన్న వెంకట సుబ్బారెడ్డి)	_	837	840	838	
79			ఇనంపట్టా	0.280	దైతఫణిరాజ్కుమార్ (సుబ్బరామయ్య)	_	837	840	838	
80	841	4.290	పట్టా	0.640	బత్తులశేషారెడ్డి (వీరారెడ్డి)	860	842	859	840	
81			పట్టా	0.380	నల్లపురెడ్డిశివరామి రెడ్డి (నారాయణ రెడ్డి)	860	842	859	840	
82			పట్టా	1.500	మల్లవరపువెంకటేశ్వర్లు (శేషయ్య)	860	842	859	840	
83			పట్టా	1.140	ఉమ్మడిపొలుచిన రమణయ్య (సుబ్బయ్య)	860	842	859	840	
84			పట్టా	0.630	బత్తులరవీంద్ర రెడ్డి (శేషారెడ్డి)	860	842	859	840	
85	842	2.200	ఇనంపట్టా	0.830	బత్తులశేషారెడ్డి (వీరారెడ్డి)	841	843	859	840	
86			ఇనంపట్టా	0.820	బత్తులరవీంద్ర రెడ్డి (శేషారెడ్డి)	841	843	859	840	
87	844	3.480	ఇనంపట్టా	0.740	దాచూరివెంకారెడ్డి (నరసారెడ్డి)	843	845	853	840	
88			ఇనంపట్టా	1.480	లింగారెడ్డిమధుసూదనరెడ్డి (రమణారెడ్డి)	843	845	853	840	
89			ఇనంపట్టా	1.260	బొడ్డుశ్రీనివాసులరెడ్డి (గోపాల్ రెడ్డి)	843	845	853	840	
90	845	3.600	ఇనంపట్టా	0.450	వేలమూరిశివప్రసాద్ (రామక్రిష్ణ)	844	848	849	846	
91			ఇనంపట్టా	0.900	కత్తిరమణయ్య (వెంకటేశ్వర్లు)	844	848	849	846	
92			ఇనంపట్టా	0.450	కుంకళాదేవసేన (ఆదిశేషారెడ్డి)	844	848	849	846	
93			ఇనంపట్టా	0.450	ఇతరులు (ఇతరులు)	844	848	849	846	
94	849	3.310	పట్టా	2.210	లింగారెడ్డిమధుసూదనరెడ్డి (రమణారెడ్డి)	844	848	850	845	
95			పట్టా	1.100	కొండ్రెడ్డిబాస్కర్ రెడ్డి (తిరుపతిరెడ్డి)	844	848	850	845	
96	853-1	1.920	పట్టా	1.920	స్వర్ణరామచంద్రా రెడ్డి (చిన వెంకట సుబ్బా రెడ్డి)	843	852	854	844	
97	853-2	0.280	పట్టా	0.280	స్వర్ణహస్విత్ రెడ్డి (మైనర్ గార్డియన్ సుమంత్ రెడ్డి)	843	852	854	844	
98	854-2	2.190	పట్టా	0.500	ఆళ్ళసువర్చల (వెంకట రమణారెడ్డి)	855	956	876	853	
99			పట్టా	0.160	బద్వేలిశ్రీ దీప (విష్ణు సాగర్ రెడ్డి)	855	956	876	853	
100			పట్టా	1.000	ఆళ్ళసువర్చల (వెంకట రమణారెడ్డి)	855	956	876	853	
101			పట్టా	0.530	బద్వేలిశ్రీ దీప (విష్ణు సాగర్ రెడ్డి)	855	956	876	853	
102	855-1	1.020	పట్టా	0.260	కేసవరపువానమ్మ (కృష్ణారెడ్డి)	862	854	875	856	
103			పట్టా	0.760	కేశవరపువెంకట నారాయణ రెడ్డి (వెంకట కృష్ణా రెడ్డి)	862	854	875	856	
104	855-2	1.140	పట్టా	0.070	లింగారెడ్డివెంకట రమణమ్మ (చంద్రశేఖర్ రెడ్డి)	862	854	875	856	
105			పట్టా	0.570	కలికిమధుసూదన రెడ్డి (కృష్ణారెడ్డి)	862	854	875	856	
106			పట్టా	0.500	కేశవరపుక్రిష్ణారెడ్డి (కొండారెడ్డి)	862	854	875	856	
107	857-1	1.400	పట్టా	0.200	దాచూరిశివా రెడ్డి (చిన సుబ్బారెడ్డి)	858	843	856	859	
108			పట్టా	0.500	విజయనాగరపట్నం మలకొండయ్య (పెద్దరాఘువులు)	858	843	856	859	
109			పట్టా	0.700	దాచూరిశివా రెడ్డి (చిన సుబ్బారెడ్డి)	858	843	856	859	
110	857-2	2.180	పట్టా	1.230	కలికిమధుసూదన రెడ్డి (కృష్ణారెడ్డి)	858	843	856	859	
111			పట్టా	0.500	కొక్కిలిగడ్డవాణి (ఏడుకొండలు)	858	843	856	859	
112			పట్టా	0.450	కొక్కిలిగడ్డవాణి (ఏడుకొండలు)	858	843	856	859	

సమావేశంలో మాట్లాడుతున్న సెర్ప్ అడిసినల్ సిఇఒ

మహిళల అభివృద్ధ్యే డిఆర్‌డిఎ లక్ష్యం

- సెర్ప్ అడిషనల్ సిఇఒ ఆర్. శ్రీరాములు నాయుడు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మహిళల అభివృద్ధ్యే సెర్ప్ డిఆర్‌డిఎ లక్ష్యమని సెర్ప్ అడిషనల్ సిఇఒ ఆర్. శ్రీరాములు నాయుడు అన్నారు. పిజి ఆర్ఎస్ హాల్‌లో డిఆర్‌డిఎ వెలుగు సిబ్బందితో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమాఖ్య సమావేశాలు సక్రమంగా జరగాలని, ఈ సమావేశాలకు సిబ్బంది అందరూ తప్పకుండా హాజరు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన స్వయం సహాయక సంఘ సభ్యుల ఫేసియల్ రికగ్నైజేషన్ సంఘ సమావేశం జరిగే స్థలంను జియో ఫినిషింగ్ పై సిబ్బంది అందరూ సక్రమంగా పని చేయాలని పేర్కొన్నారు. ఫేషియల్ రికగ్నైజేషన్ జియో ఫినిషింగ్ చేయటంతో బోగస్ సభ్యులు, బోగస్ సంఘాలు అరికట్టనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో సిబ్బంది మొబైల్ బుక్ కీపింగ్‌లో ప్రతినెల 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా 5, 6 సంఘాలకు ఒక ఎన్యుమరేటర్‌ను గుర్తించి వారి ద్వారా సంఘ సభ్యులకు యాన్యువల్ క్రెడిట్ లైవ్ లీ వుడ్ వుడ్ ప్లాన్ (ఏసీఎల్పీ) తయారు చేసి తద్వారా సీసీ సమక్షంలో సభ్యురాలు బయోమెట్రిక్ అథెంటిఫికేషన్తో సభ్యురాలికి ఏ నెలలో ఏ యాక్టివిటీ కోసం ఎంత డబ్బు అవసరం అవుతుందని హౌస్ హోల్డ్ లవ్లీ హుడ్ ప్లాన్ తయారు చేసి మైక్రో క్రెడిట్ ప్లాన్ డిజిటల్ ఎంసిపి తయారు చేసి ఏపీఎం బయోమెట్రిక్ అతంటికేషన్‌తో బ్యాంక్ మేనేజర్ లాగిన్‌కి పంపించి రుణాలు ఇప్పించేలా ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇప్పటివరకు 30,687 సంఘాలకు గాను 14,716 సంఘాలకు హౌస్ హోల్డ్ లవ్లీ హుడ్ ప్లాన్ తయారు చేయడం జరిగింది. ఇందులో భాగంగా బ్యాంకు వారు 10,927 సంఘాలను అప్రూవ్ చేయడం జరిగింది. దాదాపుగా రూ.1174 కోట్లు మేరకు అప్రూవల్ చేసినట్లు తెలిపారు. ఇందులో వెనుకబడిన సంజామల, బేతంచర్ల, కొలిమిగుండ్ల, ఉయ్యాలవాడ, ఆత్మకూరు మండలాల సిబ్బంది ప్రగతి పెంచాలని ఆదేశించారు. సమీక్షలో డిఆర్‌డిఎ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వైబి శ్రీధర్ రెడ్డి, డిపిఎంయు స్టాఫ్, 29 మండలాల ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

28న గిరిజనుల ఆత్మీయ సమావేశం

పోస్టర్లు విడుదల చేస్తున్న గిరిజన నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల

ఈ నెల 28న గుంటూరులోని అంబేద్కర్ భవనంలో గిరిజనుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు. నంద్యాల పట్టణంలోని స్థానిక జిపిఎస్ కార్యాలయంలో ఆయన మంగళవారం ముఖ్య నేతల సమావేశం నిర్వహించి మీడియాతో మాట్లాడారు. గిరిజన జాబితాలోకి బి.సి-ఎలో ఉంటూ, సమాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా, ఉద్యోగపరంగా ఎంతో అభివృద్ధి చెందిన బోయ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చాలన్న ఆలోచనలను ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. పాలక ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, రాజ్యాంగాన్ని ఉల్లంఘించిందన్నారు. జాతీయ స్థాయిలో విద్య, ఉపాధి, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరంగా అన్ని రంగాలలో వెనుకబాటు తనానికి, అవమానానికి గిరిజనులు గురౌతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, జివిఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు రవీంద్ర నాయక్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు సుధాకర్ నాయక్, పుల్లన్న నాయక్, బాల నాయక్, కటాల కృష్ణ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి కల్పనే లక్ష్యం

ప్రజాశక్తి - వెలుగోడు

పట్టణంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఎస్తేర్ రాణి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లు, ట్రైనింగ్ సెంటర్‌ను వెలుగోడు, ఆత్మకూరు, కురుకుంద, ఇందిరానగర్‌లో మంగళవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని పేర్కొన్నారు. టైలరింగ్ శిక్షణ ద్వారా మహిళలు ఇంటి నుంచి ఉపాధి పొందే అవకాశం ఉందని ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. మండల టిడిపి నాయకులు సయ్యద్ అంజా, బాబురావు హాజరయ్యారు. స్టేట్ లీడర్ వి సంపూర్ణ రావు, ఎస్తేరు రాణి, సువార్తమ్మ, శారోన్, రత్న, రాజుల ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ ఇచ్చారు. మహిళలకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు కల్పించేలా సహకారం అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఆలయంలో విశేష పూజలు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం దేవస్థానంలో లోకకల్యాణం కోసం మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు నిర్వహించారు. అలాగే నందీశ్వర స్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతో, ఫలద్రోకాలతో, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం, బస్మోదకం, రుద్రాక్షోదకం, పుష్పోదకం, సువర్ణోదకం, మల్లికా గుండం నుండి శుద్ధ జలంతో అభిషేకాన్ని నిర్వహించారు. శ్రీశైలం క్షేత్ర పాలకుడైన శ్రీ బయలు వీరభద్ర స్వామికి విశేష పూజలు నిర్వహించారు.

పల్స్ పోలియో విజయవంతం

ప్రజాశక్తి - సిరివెళ్ల

- డాక్టర్ ముఖేష్

ప్రభుత్వ ఆస్పత్రి పరిధిలోని గ్రామాల్లో మూడు రోజులపాటు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని డాక్టర్ ముకేశ్,డాక్టర్ ఆంజనేయులు నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ముఖేష్, డాక్టర్ రామాంజనేయులు నాయక్ మాట్లాడారు. మొదటి రోజు బూత్ ఆక్టివిటీ రోజు 97 శాతం పిల్లలు పోలియో చుక్కలు వేయించుకున్నారని తెలిపారు. సోమ, మంగళవారాలు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి మిస్ అయిన పిల్లలకు మూడు శాతం పోలియో చుక్కలు వేయించి 100 శాతం లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. పోలియో చుక్కల సందర్భంగా ఆరోగ్య కేంద్ర పరిధిలో మొత్తం 3,059 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఒ రామ్మోహన్ రెడ్డి, ఆరోగ్య, ఐసిడిఎస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ వైద్యాధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

113	858-1	2.050	పట్టా	0.020	లింగారెడ్డిచంద్రశేఖర రెడ్డి (సుబ్బారామిరెడ్డి)	861	857	855	859	
114			పట్టా	1.650	నల్లపురెడ్డిఅపర్ల (శివరామి రెడ్డి)	861	857	855	859	
115			పట్టా	0.380	నల్లపురెడ్డిప్రభావతమ్మ (రామకృష్ణారెడ్డి)	861	857	855	859	
116	858-2	0.880	పట్టా	0.020	లింగారెడ్డిచంద్రశేఖర రెడ్డి (సుబ్బారామిరెడ్డి)	861	857	855	859	
117			పట్టా	0.480	నల్లపురెడ్డిఅపర్ల (శివరామి రెడ్డి)	861	857	855	859	
118			పట్టా	0.380	నల్లపరెడ్డిసింధుప్రియ (శ్యామ్ గోపాలరెడ్డి)	861	857	855	859	
119	860	2.060	పట్టా	1.000	లింగారెడ్డిచంద్రశేఖర రెడ్డి (సుబ్బారామిరెడ్డి)	824	841	861	839	
120			పట్టా	1.060	లింగారెడ్డిసుబ్బరామిరెడ్డి (వెంకటసుబ్బారెడ్డి)	824	841	861	839	
121	862	2.840	ఇనంపట్టా	1.420	కేతిరెడ్డివెంకటశేషమ్మ (రెడ్డి)	863	875	873	861	
122			ఇనంపట్టా	1.000	నల్లపురెడ్డిప్రభావతమ్మ (రామకృష్ణారెడ్డి)	863	875	873	861	
123			ఇనంపట్టా	0.420	నల్లపరెడ్డిశ్యామ్ గోపాల్ రెడ్డి (రామకృష్ణారెడ్డి)	863	875	873	861	
124	863	6.020	ఇనంపట్టా	0.750	చెనికలసుబ్బమ్మ (వెంకట నరసింహం)	864	862	868	864	
125			ఇనంపట్టా	0.750	చెనికలచిన వెంకయ్య (వెంకట నరసింహం)	864	862	868	864	
126			ఇనంపట్టా	1.050	పోటునారాయణ (వెంగయ్య)	864	862	868	864	
127			ఇనంపట్టా	0.760	మంచిరాజుదుర్గా రాంబాబు (చంద్రశేఖర్ రావు)	864	862	868	864	
128	865	0.710	ఇనంపట్టా	0.170	గంజిపెదమాలకొండయ్య (నరసయ్య)	793	864	867	824	
129			ఇనంపట్టా	0.180	పోకూరిపారిజాతం (హరి గోపాలు)	793	864	867	824	
130			ఇనంపట్టా	0.040	సవరంవెంకట్రావు (కోటయ్య)	793	864	867	824	
131			ఇనంపట్టా	0.040	సవరంఈశ్వరమ్మ (వెంకటరావు)	793	864	867	824	
132			ఇనంపట్టా	0.180	చెరువుపల్లినాగ వెంకట జనార్ధన కృష్ణ సాయి (వెంకట సుబ్బారావు)	793	864	867	824	
133	866	3.390	పట్టా	1.250	ఉమ్మడిప్రోలుశ్రీనివాసులు (సుబ్బయ్య)	868	865	863	867	
134			పట్టా	0.820	కొల్లిచిన్న కోటయ్య (అంకయ్య)	868	865	863	867	
135			పట్టా	0.500	చల్లాహైమావతి (అంకబాబు)	868	865	863	867	
136			పట్టా	0.820	కుమ్మరిగంగయ్య (కొండయ్య)	868	865	863	867	
137	867-3	1.240	పట్టా	1.240	చెరువుపల్లినాగ వెంకట జనార్ధన కృష్ణ సాయి (వెంకట సుబ్బారావు)	793	866	868	865	
138	870-1	0.650	పట్టా	0.650	కలికిరమణారెడ్డి (చిన వెంకా రెడ్డి)	792	869	790	868	
139	870-2	1.100	పట్టా	0.250	కొల్లూరుచిన్నమ్మ (వెంకటసుబ్బయ్య)	792	869	790	868	
140			పట్టా	0.250	కొల్లూరువిజయమ్మ (కోతెస్వరావు)	792	869	790	868	
141			పట్టా	0.600	సవరంశ్రీనివాసులు (రమణయ్య)	792	869	790	868	
142	870-3	1.390	పట్టా	0.350	కొల్లూరుచిన్నమ్మ (వెంకటసుబ్బయ్య)	792	869	790	868	
143			పట్టా	0.360	కొల్లూరువిజయమ్మ (కోతెస్వరావు)	792	869	790	868	
144			పట్టా	0.680	అల్లూరిప్రభాకర రావు (శివరామయ్య)	792	869	790	868	
145	870-4	1.160	పట్టా	0.570	కొల్లూరునాగేశ్వరరావు (వెంకటసుబ్బయ్య)	792	869	790	868	
146			పట్టా	0.590	తన్నీరుబ్రహ్మయ్య (పెద మాలకొండయ్య)	792	869	790	868	
147	870-5	1.260	పట్టా	0.570	ఆనోదిసీతారత్నం (వెంకటేశ్వర్లు)	792	869	790	868	
148			పట్టా	0.690	తన్నీరుబ్రహ్మయ్య (పెద మాలకొండయ్య)	792	869	790	868	
149	874-1	3.450	పట్టా	0.900	ఆళ్ళవెంకారెడ్డి (చెంచి రెడ్డి)	862	876	873	875	
150			పట్టా	2.550	ఇతరులు (ఇతరులు)	862	876	873	875	
151	874-2	0.290	పట్టా	0.290	చెరువుపల్లినాగవెంకటసాయి వరలక్ష్మి (కిడంబి మారుతీ శ్రీకాంత్)	862	876	873	875	
152	883	2.380	ఇనంపట్టా	0.380	బొద్దుఅశోక్ రెడ్డి (జయరామిరెడ్డి)	884	881	882	885	
153			ఇనంపట్టా	2.000	బత్తులమాధురి (వెంకటరమణా రెడ్డి)	884	881	882	885	
154	885	2.560	ఇనంపట్టా	1.030	యెందేటిచంద్రశేఖర బాబు (పోలయ్య)	888	886	883	887	
155			ఇనంపట్టా	0.500	గాలిగోపాలకృష్ణమూర్తి (రామారావు)	888	886	883	887	
156			ఇనంపట్టా	1.030	యెందేటిమధుబాబు (పోలయ్య)	888	886	883	887	
157	968	2.370	పట్టా	1.340	మెట్లరామకృష్ణ రెడ్డి (అచ్చిరెడ్డి)	970	967	972	1044	
158			పట్టా	0.300	బత్తులఆదినారాయణ రెడ్డి (చిన్న వెంకారెడ్డి)	970	967	972	1044	
159	969-1	0.730	పట్టా	0.730	చేజెర్లమధుసుధన్ రెడ్డీ (కోటిరెడ్డి)	985	968	970	1028	
160	969-2	0.590	పట్టా	0.190	చేజెర్లమధుసుధన్ రెడ్డీ (కోటిరెడ్డి)	985	968	970	1028	
161	969-3	1.750	పట్టా	0.330	సన్నే బోయినవసంత లక్ష్మి (బాబురావు)	985	968	970	1028	
162			పట్టా	0.410	సన్నీ బోయిన వీరరాఘుయ్య (వెంకయ్య)	985	968	970	1028	
163			పట్టా	0.020	ఇతరులు (ఇతరులు)	985	968	970	1028	
164	970-3	0.480	పట్టా	0.290	మెట్లరామకృష్ణ రెడ్డి (అచ్చిరెడ్డి)	_	968	971	969	
165			పట్టా	0.070	బత్తులఆదినారాయణ రెడ్డి (చిన్న వెంకారెడ్డి)	_	968	971	969	
166	971-1	5.250	ఇనంపట్టా	5.250	చేజర్లశివా రెడ్డి (నరసా రెడ్డి)	984	972	974	969	
167			ఇనంపట్టా		చేవూరికోటయ్య (సుబ్బరామయ్య)	984	972	974	969	
168			ఇనంపట్టా		ఉదయగిరికోటయ్య (జాలయ్య)	984	972	974	969	
169			ఇనంపట్టా		స్వర్లవెంకట సుబ్బమ్మ (రెడ్డి)	984	972	974	969	
170			ఇనంపట్టా		మక్కేవెంకట రమేష్ (వెంకటేశ్వర్లు)	984	972	974	969	
171			ఇనంపట్టా		చేవూరిపెద వెంకటేశ్వర్లు (కోటయ్య)	984	972	974	969	
172			ఇనంపట్టా		చేవూరివెంకట రమణయ్య (కోటయ్య)	984	972	974	969	
173			ఇనంపట్టా		ఇతరులు (ఇతరులు)	984	972	974	969	
174	971-2	1.010	పట్టా	0.500	బొద్దుకృష్ణారెడ్డి (పిచ్చిరెడ్డి)	984	972	974	969	
175			పట్టా	0.510	నిమ్మగడ్డఅరుణమ్మ (శ్రీ)	984	972	974	969	
176	972-1	0.380	పట్టా	0.380	ఇతరులు (ఇతరులు)	984	972	974	969	
177	972-2	2.770	పట్టా	0.600	కోలగట్ల.పద్మజ (కొండారెడ్డి)	984	972	974	969	
178	974	4.960	ఇనంపట్టా	0.250	కత్తిరమణమ్మ (నారయ్య)	984	973	975	971	
179			ఇనంపట్టా	0.410	చేవూరిసుబ్బులు (చెంచయ్య)	984	973	975	971	
180			ఇనంపట్టా	0.170	కత్తిశీనయ్య (నారాయణ)	984	973	975	971	
181			ఇనంపట్టా	0.015	కొంజేటిఓబయ్య (సుబ్బిశెట్టి)	984	973	975	971	
182			ఇనంపట్టా	0.410	మెట్లరామకృష్ణ రెడ్డి (అచ్చిరెడ్డి)	984	973	975	971	
183			ఇనంపట్టా	0.220	మెట్లలక్ష్మమ్మ (అచ్చి రెడ్డి)	984	973	975	971	
184			ఇనంపట్టా	0.680	మిరియంభాస్కర్ రావు (కోటయ్య)	984	973	975	971	
185			ఇనంపట్టా	0.750	లింగారెడ్డిరామకృష్ణా రెడ్డి (సుబ్బారెడ్డి)	984	973	975	971	
186			ఇనంపట్టా	0.835	కొంజేటిచంద్రశేఖరం (ఓబయ్య)	984	973	975	971	
187	975-1	0.090	పట్టా	0.050	బొద్దుజయరామిరెడ్డి (సుబ్బరామిరెడ్డి)	984	_	977	971	
188			పట్టా	0.040	బొద్దుజాలమ్మ (జయరామిరెడ్డి)	984	_	977	971	
189	975-2	0.470	పట్టా	0.230	మిరియంభాస్కర్ రావు (కోటయ్య)	984	_	977	971	
190			పట్టా	0.240	ఉప్పిరెట్లతిరుమల (శ్రీను)	984	_	977	971	
191	975-3	0.490	పట్టా	0.490	ఉప్పిరెట్లతిరుమల (శ్రీను)	984	_	977	971	
192	975-4	0.620	పట్టా	0.620	ఉప్పిరెట్లతిరుమల (శ్రీను)	984	_	977	971	
193	976-1	3.400	పట్టా	0.390	మెట్లాజగదీష్ (రామకృష్ణా రెడ్డి)	977	973	961	975	
194			పట్టా	0.390	మెట్టామధుసూధన్ రెడ్డి (రామకృష్ణా రెడ్డి)	977	973	961	975	
195			పట్టా	1.500	చావుటూరికోటేశ్వరరావు (రాఘువులు)	977	973	961	975	
196			పట్టా	1.120	ఇతరులు (ఇతరులు)	977	973	961	975	
197	976-2	0.280	పట్టా	0.280	ఇతరులు (ఇతరులు)	977	973	961	975	
198	977-1	2.600	పట్టా	1.330	బొద్దుజయరామిరెడ్డి (సుబ్బరామిరెడ్డి)	979	976	978	984	
199			పట్టా	1.270	బొద్దుజాలమ్మ (జయరామిరెడ్డి)	979	976	978	984	
200	977-2	2.620	పట్టా	1.330	బొద్దుజయరామిరెడ్డి (సుబ్బరామిరెడ్డి)	979	976	978	984	
201			పట్టా	1.290	బొద్దుజాలమ్మ (జయరామిరెడ్డి)	979	976	978	984	
202	978	2.760	ఇనంపట్టా	1.510	చిట్లావెంకటేశ్వర్లు (వెంకయ్య)	979	976	961	977	
203			ఇనంపట్టా	0.500	బత్తులసుబ్బారెడ్డి (లింగారెడ్డి)	979	976	961	977	
204			ఇనంపట్టా	0.750	కొక్కిలిగడ్డసుబ్రహ్మణ్యం (వెంకటేశ్వర్లు)	979	976	961	977	
205	979	1.910	పట్టా	1.000	మెట్లరామకృష్ణ రెడ్డి (అచ్చిరెడ్డి)	961	977	978	980	
206			పట్టా	0.910	మెట్లరామకృష్ణ రెడ్డి (అచ్చిరెడ్డి)	961	977	978	980	
207	980-1	1.350	పట్టా	0.675	మెట్లాజగదీష్ (రామకృష్ణా రెడ్డి)	981	979	_	983	
208			పట్టా	0.675	మెట్టామధుసూధన్ రెడ్డి (రామకృష్ణా రెడ్డి)	981	979	_	983	
209	980-2	0.700	పట్టా	0.700	చేజర్లసరోజనమ్మ (కృష్ణారెడ్డి)	981	979	_	983	
